



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 19 అక్టోబర్ 2025

పేజీలు - 08





# బిజివేముల కోటకు బీటలు?

## బద్వేల్‌లో వీరారెడ్డి కుటుంబ చేయి దాటిపోతున్న టీడీపీ పగ్గాలు?


2 పేజీలో




- నాయకత్వ మార్పుపై అధిష్టానం సంకేతాలు
- నియోజక వర్గ ఇంఛార్జిగా రితేష్‌తో పాటు డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణరెడ్డి పేరు పరిశీలన?
- ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా నియోజక వర్గంలో అభిప్రాయ సేకరణ
- సంచలనంగా టీడీపీ అధిష్టానం నిర్ణయం
- జిల్లా టీడీపీ రాజకీయాల్లో జోరుగా చర్చ

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

బద్వేల్ నియోజక వర్గం పేరు వినగానే గుర్తుకు వచ్చేది బిజివేముల వీరారెడ్డి. రాజకీయ మేధావి. ఒంటిచేత్తో జిల్లా రాజకీయలను శాసించిన నేత. ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన ఆయన జిల్లా తెలుగుదేశంలో పెద్దాయనగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితం ప్రారంభమైనప్పటి నుంచి బద్వేల్‌ను కంచుకోటగా మార్చుకున్నారు. ప్రత్యర్థి ఎవరైనా ఆయన ముందు బలాదూర్. ఆయన మరణం తరువాత ఆ నియోజక వర్గంలో టీడీపీ గెలవనే లేదు. ఆయన రాజకీయ వారసత్వాన్ని పుచ్చుకున్న కుమార్తె కొనిరెడ్డి విజయమ్మ, మనవడు రితేష్‌రెడ్డిలు సైతం నియోజక వర్గంపై పట్టు సాధించలేకపోతున్నారు. బద్వేల్‌పై ఆ కుటుంబ అర్థ శతాబ్దపు ఆధిపత్యానికి గండిపడేలా కనిపిస్తోంది. టీడీపీ అధిష్టానం బద్వేల్ నియోజక వర్గంలో ప్రత్యామ్నాయ నాయకత్వానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం బద్వేల్ నియోజక వర్గ ఇంఛార్జిగా రితేష్‌రెడ్డి, డీసీసీ బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పేర్లపై ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించడం సంచలనంగా మారింది. జిల్లా రాజకీయాల్లో చర్చ మొదలైంది.

## ఉరుసు ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**నవంబర్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఉరుసు మహోత్సవాలు**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: నవంబర్ 4 నుండి 10 వ తేదీ వరకు జరుగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు ఉత్సవాలను కులమతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.

శనివారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ నందు అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ, ముందస్తు ఏర్పాట్లపై.. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసీ అదితి సింగ్ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, తదితర అధికారులు, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు హాజర య్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ..మిగతా 2పేజీలో

## సీఎం చంద్రబాబుకు అహ్వానం

**ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి**



కడప బ్యూరో - మేజర్‌న్యూస్: దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును 2లో

## మత స్వేచ్ఛా చట్టం అమల్లోకి తేవాలి

**శ్రీ అచలానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి**



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: బ్రహ్మంగారి మఠం మండలం, తోట్లపల్లె గ్రామంలో ఉన్న శ్రీ అచలానంద ఆశ్రమం లో జరిగిన ప్రాంత ధర్మాచార్యుల సదస్సు లో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన పీఠాధిపతులు పాల్గొన్నారు. శ్రీ అచలానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ విరజానంద స్వామి వారి అధ్యక్షతన జరిగిన ఈ ప్రాంత ధర్మాచార్యుల సదస్సు లో పీఠాధిపతులు అందరూ కలిసి మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా మత స్వేచ్ఛా చట్టం అమల్లోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భముగా శ్రీ విరజానందస్వామి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఉన్న స్వయం ప్రతిపత్తి కలిగిన పీఠాలకు సంబంధించిన పీఠాధిపతులు అందరూ ఈ ప్రాంత ధర్మాచార్యుల సదస్సులో పాల్గొని సలహాలు సూచనలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. మన భారత ..మిగతా 3పేజీలో

## పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం



3లో

## చెట్లను నాటుదాం పర్యావనాన్ని కాపాడుకుందాం!

**కలెక్టర్ చేరుకూరి శ్రీధర్**

**ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్**



...వార్త 5వ పేజీలో

# బిజివేముల కోటకు బీటలు?

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా రాజకీయాల్లో బద్వేల్ నియోజక వర్గానికి ప్రత్యేక స్థానముంది. 1952లో నియోజక వర్గం ఏర్పాటైనప్పటి నుంచి 2004 ఎన్నికల వరకు జనరల్ కేటగిరి కిందే కొనసాగింది. ఆ తరువాత నియోజక వర్గాల పునర్విభజనలో 2009 నుంచి ఎస్సీ రిజర్వుడు కిందకు మారిపోయింది. ప్రస్తుతం ఎస్సీ స్థానంగా కొనసాగుతోంది. అయితే జనరల్ కింద కొనసాగుతున్న సమయంలో ఈ నియోజక వర్గ రాజకీయం రసవత్తరంగా ఉండేది. మొదటి ఎమ్మెల్యే వడ్డెమాను చిదానందం. తరువాత బండారు రత్నసభాపతి. 1967లో బిజివేముల వీరారెడ్డి కాంగ్రెస్ తరుపున మొదటి సారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తరువాత 1972, 83లోను వీరారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. 1985లో తెలుగుదేశం పార్టీలో 1985, 94, 99 ఎన్నికల్లో గెలిచారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రిగా పని చేశారు. బద్వేల్ నియోజక వర్గాన్ని కంచుకోటగా మార్చుకున్నారు. అప్పుడప్పుడు ఒకరిద్దరు నేతలు ఎమ్మెల్యేలుగా ఎన్నికైనా బద్వేల్ అంటే మొదట గుర్తుకు వచ్చేది వీరారెడ్డి మాత్రమే. అప్పటికే బద్వేల్‌పై ఆయన ఆధిపత్యం కొనసాగుతున్నా తెలుగుదేశంలో చేరిన తరువాత ఆయనకు నియోజక వర్గంపై మరింత పట్టుపెరిగింది. గ్రామ స్థాయి నేతలను సైతం వరుసలతో పిలవడం జరిగేది. టీడీపీ అధిష్టానం వద్ద ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టింది. జిల్లా తెలుగుదేశం పార్టీకి పెద్ద దిక్కుగా మారారు. అప్పట్లో జిల్లా కాంగ్రెస్‌లో వైయస్.రాజశేఖర్‌రెడ్డి, మైసూరారెడ్డి, డియల్.రవీంద్రారెడ్డి, వరదరాజుల రెడ్డి వంటి నేతలున్నా టీడీపీ పక్షానా అంతా తానై జిల్లా రాజకీయాలను శాసించారు. కానీ, 2000 సంవత్సరంలో ఆయన మృతితో టీడీపీ జిల్లా పెద్ద దిక్కును కొల్పోయింది. ఆయన రాజకీయ వారుసురాలిగా తెరపైకి వచ్చిన కుమార్తె కొనిరెడ్డి విజయమ్మ 2001 ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆమె తన ఒరవడిని కొనసాగించ లేకపోయారు. 2004 ఎన్నికల్లో ఓడిపోయారు. 2009లో నియోజక వర్గం ఎస్సీ రిజర్వుడుగా మారిపోయింది. అప్పటి నుంచి నియోజక వర్గ టీడీపీ బాధ్యతలు చేపట్టి విజయమ్మ పని చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె కుమారుడు రితేష్‌రెడ్డి నియోజక వర్గ ఇంఛార్జిగా కొనసాగుతున్నారు. అంటే పార్టీ పుట్టినప్పటి నుంచి నేటి వరకు 40 సంవత్సరాలుగా ఆ కుటుంబమే నియోజక వర్గంలో టీడీపీ నాయకత్వ బాధ్యతలను నిర్వహిస్తోంది. ఇందులో ఒక విషయాన్ని గమనించాలి. వీరారెడ్డి మరణం తరువాత జరిగిన ఉపఎన్నికల తరువాత ఇప్పటి వరకు ఈ స్థానంలో తెలుగుదేశం గెలవలేదు. టీడీపీకి కంచుకోటగా ఉన్న బద్వేల్ ప్రస్తుతం వైసీపీకి కీలక స్థానంగా మారిపోయింది. టీడీపీ పరిస్థితి దిగజారుతూ వస్తోందని అధిష్టానం గుర్తించింది. పార్టీ పుట్టినప్పటి నుంచి బిజివేముల వీరారెడ్డి కుటుంబం చేతిలోనే నియోజక వర్గ నాయకత్వం కొనసాగుతోంది.

**మార్పుకు నాంధిపలికిన అధిష్టానం?..**

అయితే బద్వేల్ నియోజక వర్గంలో టీడీపీ నాయకత్వ మార్పుపై కొంత కాలంగా ఊహాగానాలు సాగుతున్నాయి. ప్రస్తుతం నియోజక వర్గబాధ్యతలు తల్లి విజయమ్మ, తనయుడు రితేష్‌రెడ్డిలు పర్యవేక్షిస్తున్నారు. ఎస్సీ రిజర్వుడు స్థానంగా మారినప్పటి నుంచి కూడా అభ్యర్థుల ఎంపికలో అధిష్టానం వీరి అభిప్రాయానికే ప్రాధాన్యత ఇచ్చేది. కానీ కొన్ని రాజకీయ పరిణామాలతో ఫలితాలు అనుకూలంగా రాలేదు. 25 ఏళ్ళుగా బద్వేల్‌లో టీడీపీ అభ్యర్థి గెలవలేదు. దీంతో నియోజక వర్గ నాయకత్వ మార్పుపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌లు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే నియోజక వర్గానికే చెందిన డీసీసీ బ్యాంకు అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డిపై అభిప్రాయ సేకరణ చేపట్టింది. రెండు రోజులుగా బద్వేల్ నియోజక వర్గంలోని పార్టీ కేడర్‌కు పార్టీ కార్యాలయం నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ వస్తున్నాయి. నియోజక వర్గ ఇంఛార్జిగా రితేష్‌రెడ్డి అని భావిస్తే ఒకటి నొక్కడి.. సూర్యనారాయణ రెడ్డి అని భావిస్తే రెండు నొక్కి మీ అభిప్రాయాన్ని తెలియ చేయండని అధిష్టానం కోరుతోంది. ఈ వ్యవహారంతో బద్వేల్ నియోజక వర్గంలో రాజకీయ అలజడి మొదలైంది. టీడీపీ శ్రేణుల మధ్య పెద్ద ఎత్తున చర్చ ప్రారంభమైంది.

**40 ఏళ్ళ నాయకత్వానికి తెర..**

బద్వేల్ పెద్దాయనగా గుర్తింపు పొందిన బిజివేముల వీరారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరినప్పటి నుంచి అంటే 1985 నుంచి నియోజక వర్గ పార్టీ బాధ్యతలు ఆయన చూసుకునే వారు. ఆయన మరణం తరువాత ఆయన కుమార్తె విజయమ్మ పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జిగా ఆమె కుమారుడు రితేష్‌రెడ్డి కొనసాగుతున్నారు. అంటే దాదాపు 40 ఏళ్ళపాటు బిజివేముల కుటుంబమే పార్టీ నాయకత్వాన్ని మోస్తోంది. తొలిసారిగా వీరారెడ్డి కుటుంబం నుంచి కాకుండా మరో వ్యక్తిపేరు తెరపైకి వచ్చింది. ఏదిఏమైనప్పటికీ టీడీపీ అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# ఉరుసు ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యం కలిగిన అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను.. కడప నగర ఫెస్టివల్ గా మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా.. స్టాండర్డ్ నిబంధనలను పాటిస్తూ.. ఉరుసు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.15 రోజుల ముందుగానే.. ముందస్తు ప్రణాళికతో అన్నిరకాల ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల అధికారులు, దర్గా మేనేజ్మెంట్, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఉరుసు ముందస్తు ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖలకు జిల్లా కలెక్టర్ విధులు కేటాయించారు.

**ప్రత్యేక శానిటేషన్ మున్సిపల్ అధికారుల బాధ్యత..**

ప్రధానంగా పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమలను చేపట్టాలన్నారు.మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత ఏర్పాట్లను చూడాలన్నారు. మొబైల్ టాయిలెట్స్, సురక్షితమైన తాగునీరు, హై మాస్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు.ప్రధాన కూడళ్లను అందంగా విద్యుత్ లైట్లతో అలంకరించాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా దర్గా పరిసర ప్రాంతాలను ప్లాస్టిక్ ఫ్రీ మరియు సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. దర్గాను కలిపే రోడ్లను పాట్ హోల్ ఫ్రీ రోడ్స్‌గా ఆర్అండ్‌బి సహకారంతో పూర్తి చేయాలన్నారు.రోడ్లకు ఇరువైపులా.. ఉరుసు మహోత్సవాలు సమయంలో ఆయా పరిసరాల్లో.. క్రమం తప్పకుండా సోడియం హైపోక్లోరైడ్, బ్లీచింగ్ పౌడర్ చెల్లించే ఏర్పాటు చేయాలన్నారు. దర్గా పరిసర ప్రాంతాలలో గార్బేజ్ ,శానిటేషన్ వెహికల్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు.

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా...**

పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు.పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రానున్న నేపథ్యంలో అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు, కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. ట్రాఫిక్,పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భద్రతా ప్రామాణాలను పాటిస్తూ అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మోనిటరింగ్ చేయాలన్నారు. మెయిన్ రోడ్ నుంచి దర్గాకు వెళ్లే ప్రాంతాలలో భక్తులకు విఐపి లకు వివిఐపి లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో క్రౌడ్ మేనేజ్మెంట్..**

దర్గా ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా క్రౌడ్ మేనేజ్మెంట్ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కడప ఆర్డీవోను ఆదేశించారు. పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా గుమికుడే ప్రాంతాలలో బారికేట్స్ ను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. దర్గా నుండి అంబులెన్స్ ద్వారా హాస్పిటల్స్ వెళ్లడానికి తప్పకుండా గ్రీన్ ఛానల్ దారిని ఏర్పాటు చేయాలన్నారు.అలాగే పెద్ద దర్గా ఉరుసు మహోత్సవాలకు సంబంధించిన హోల్డింగ్లను వెల్కం బోర్డుల ఏర్పాట్లు , విఐపి ప్రోటోకాల్, ప్రముఖులకు ప్రజాప్రతినిధులకు దర్గా ఆహ్వానాలు వంటి అంశాలను చూసుకోవాలని డిఆర్ఓ ను ఆదేశించారు.

**వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు..**

వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. 108, అంబులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు.అలహ్లాగె లైఫ్ సపోర్ట్ టీంలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన సంభవించినప్పుడు భక్తులకు ఎమర్జెన్సీ వైద్యం అందించడానికి రిమ్స్ మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ ను రెడీగా ఉంచుకోవాలన్నారు. వైద్య సహాయం అందించడానికి స్ట్రక్చర్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఉర్సు మహోత్సవాల్లో పాల్గొనే మెడికల్ టీంలు అత్యవసర సేవలు అందించడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్, ఎయిర్పోర్ట్ ప్రాంతాలలో పెద్ద దర్గా మరియు ఇతర దేవాలయాల టెంపుల్ టూరిజం క్యాంపెయిన్ చేపట్టాలని పర్యాటక అధికారులకు సూచించారు. పెద్ద దర్గా ఉర్సులో పాల్గొనే భక్తులకు ప్రముఖులకు అవగాహన పెంచే విధంగా టూరిస్ట్ గైడెన్స్ అందివాలన్నారు.

**ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు..**

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రధాన ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ వంటి ప్రాంతాల నుంచి అమీన్ పీర్ పెద్ద దర్గా ప్రాంతానికి షటిల్, బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. బస్సులపై పెద్ద దర్గా ఉరుసు మహోత్సవాలపై అవగాహన పెంచేలా క్యాంపెయిన్ పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాయలసీమ జిల్లాలు హైదరాబాద్ విజయవాడ వంటి ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. అలాగే ఉరుసు ప్రధాన రోజున దర్గా నుంచి వాటర్ గండి వరకు రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెద్ద దర్గా ఉరుసు మహోత్సవంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పవర్ మేనేజ్మెంట్ చేయాలన్నారు. షార్ట్ సర్క్యూట్లు సంభవించకుండా విద్యుత్ శాఖ అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రధానమైన జంక్షన్ బాక్సు వద్ద అనుభవం కలిగిన వ్యక్తులను నియమించాలన్నారు. అలాగే ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు వాటి నిర్వహణ పక్కాగా చేయాలని విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**సమాచార శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం..**

అమీన్ పేర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలను అత్యంత ప్రాచుర్యం వచ్చే విధంగా భక్తుల్లో అవగాహన పెంచే విధంగా అడ్వర్టైజంట్ క్యాంపెయిన్లు నిర్వహించాలన్నారు. అలాగే జిల్లాలోని చారిత్రక నేపథ్యం కలిగిన ఒంటిమిట్ట దేవుని కడప దేవాలయాలపై టెంపుల్ టూరిజం పై అవగాహన పెంచే విధంగా పర్యాటక అధికారులతో కలిసి ప్రణాళిక చేయాలని సూచించారు. పెద్ద దర్గా ఉరుసు ప్రాంతాలలో ఎలాంటి ఫైర్ యాక్సిడెంట్లు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని అగ్నిమాపక శాఖ అధికా రులను ఆదేశించారు. అలాగే ఉర్సు పరిసర ప్రాంతాల్లో అత్యవసరమైన మినీ వ్యాన్లను, ఫైర్ ఇంజన్ ను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్..**

గతంలో పెద్ద దర్గా ఉర్సు నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ఉరుసు మహోత్సవంలో కూడా ఈ మల్టీ డిస్ప్లేనరీ కంట్రోల్ రూమ్ కొనసాగుతుందని ఇందులో ఏడు శాఖలకు చెందిన అధికారులు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఉరుసు ప్రారంభానికి వారం రోజుల ముందు మరోసారి ఉరుసు నిర్వహణ కమిటీతో సమావేశం ఏర్పాటు చేస్తామనీ జిల్లా కలెక్టర్ తెలిపారు.

**పటిష్ట భద్రత చర్యలు : ఎస్పీ షెల్కే నచికేత్**

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎస్పీ షెల్కే నచికేత్.. అమీన్ పీర్ దర్గా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని, నిర్దేశించిన ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదనపు భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మైక్రో ప్లానింగ్ ఆక్సిడెంట్ ఫ్రీ గా ఉత్సవంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ దర్గా మేనేజ్మెంట్,ఇతర జిల్లా అధికారుల సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ ,బందోబస్తు, సేఫ్టీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అనుకోని సంఘటనలు సంభవించినప్పుడు ప్రాంతాన్ని ఖాళీ చేయించడానికి పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ట్రైనింగ్ ఇప్పించి డిజిటల్ ప్లాన్ కూడా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ పెద్ద దర్గా ఉరుసు మహోత్సవాలకు సంబంధించి ఆయా శాఖలకు కేటాయించిన అధికారులు విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. మల్టీ డిస్ప్లేనరీ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించే ఏడు శాఖలకు సంబంధించిన అధికారులు ఇవాక్యుయేషన్ ప్లాన్ సంబంధిత అంశాలపై అవగాహన కలిగి పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించి మాక్ డ్రిల్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్,జిల్లా మైనారిటీ ఆఫీసర్ ఇదయతుల్లా, అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ,ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ రమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాగరాజు, జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు,కడప మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్, ఇతర జిల్లా అధికారులు, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు అహ్వానం



ఆహ్వానించారు. కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ శనివారం సీఎంను కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల నవంబర్ 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్యను పెంచండి

### ఎంపీడీవో మహబూబ్ బి



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థుల శాతం పెంచాలని ఎంపీడీవో మహబూబ్' బి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో హాస్టల్ వార్డన్ బాలుడుతో మాట్లాడుతూ మండలంలో ఉన్న రెండు హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా సౌకర్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మెనూ ప్రకారం ప్రతిరోజు వారికి పౌష్టికాహారమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ బాలుడు మాట్లాడుతూ ప్రస్తుతం సీజన వ్యాధులు రాకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని అన్నారు. పాత హాస్టల్ పాడై పోవడంతో కొత్త హాస్టల్ తయారు చేసేంతవరకు వేరే చోటికి హాస్టలును మార్చామని తెలిపారు.

## కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర




**రిమ్స్ కడప మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాల, కడపలో శనివారం నాడు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైద్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన డాక్టర్ రామ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ, "మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలంటే పొగాకు ఉత్పత్తులను, ముఖ్యంగా సిగరెట్ వినియోగాన్ని తగ్గించాలి. సిగరెట్ నుండి వచ్చే పొగ గాలి కాలుష్యానికి మూలం మాత్రమే కాకుండా, అది మృత్యువుకు కూడా కారణం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ నాగశ్రీలత, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ గురవయ్య, యన్. యస్. యస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ నాగేష్ పాల్గొన్నారు. ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడా మైదానంలో ఎస్ జి ఎఫ్ అండర్ -14, అండర్ -విభాగాలలో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. శనివారం ఈ క్రీడ పోటీలను ఎంఈఓలు శివప్రసాద్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి ల ఆధ్వర్యంలో పోటీలు ప్రారంభించారు. మండల పరిధిలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల రాణి వనంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలమకూరు, పోట్లదుర్తి గ్రామాలలోని పాఠశాలల నుంచి అండర్ -14, అండర్- 17 విభాగాలలో నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు తెలిపారు. పోటీలలో పరుగు పందెం, షాట్ పుట్ అథ్లెటిక్స్ లలో పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ తిరుపాల్ రెడ్డి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు చంద్రకాంత్, బాలాజీ, రత్న మంజుల, సంజీవ్ కుమార్, సుశీల, లక్ష్మి సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పి4 జిఎస్డబ్ల్యూఎస్ మొబైల్ అప్లికేషన్ పై అవగాహన కార్యక్రమం




**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సచివాలయ సిబ్బందికి మరియు సర్పంచులకు పి4 జి ఎస్ డబ్ల్యూ ఎస్ కార్యక్రమంపైన శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో వినోద్ కుమార్ పువ్వాడి (యాంగ్ ప్రొఫెషనల్, స్వర్ణాంధ్ర విజన్ 2047) మాట్లాడుతూ పి4లో భాగంగా మండలంలోని 11 సచివాలయల సిబ్బందిని 179 క్లస్టర్లుగా విభజించడం జరిగిందని, వారి క్లస్టర్ పరిధిలోని బంగారు కుటుంబాలను తప్పకుండా కలిసి వారి యొక్క అవసరాలను తెలుసుకొని పి4 జి ఎస్ డబ్ల్యూ ఎస్ అప్లికేషన్ లో పొందుపరచవలసిన బాధ్యత సచివాలయం సిబ్బందిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, డిప్యూటీ ఎంపిడిఓ ఫ్లోరెన్స్ పేభి, ఏవో నాగేంద్ర బాబు, 13 గ్రామ పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులు, సివిఏపియు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

### సర్పంచ్ రఘునాథరెడ్డి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం పుల్లివీడు పంచాయతీలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్లు నాటే కార్యక్రమం మరియు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుల్లివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి పాల్గొన్నారు. అలాగే పంచాయతీ సెక్రెటరీ దాదన మాబు రెడ్డి, సచివాలయం సిబ్బంది పుల్లివీడు పంచాయతీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడు తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

## వాసవి క్లబ్, వనితాక్లబ్ అధ్వర్యంలో అమృతకలశం నిత్యావసర సరుకులు పంపిణీ




**బద్వేల్. మేజర్‌న్యూస్ :** వాసవిక్లబ్ బద్వేల్ మరియు వనితాక్లబ్ బద్వేల్ వారి అధ్వర్యంలో శనివారం స్థానిక బద్వేల్ అమ్మవారి శాల నందు దాతలు సహాయ సహకారాలతో అమృతకలశం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అంతర్జాతీయ అదేశాల మేరకు దీపావళి పండుగ సందర్భంగా వారికి నిత్యావసర సరుకులతో పాటు ప్రతి ఒక్కరికి నూతన వస్త్రాలు అందిచడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షుడు అనుమలశెట్టి సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ సంయుక్తంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులు శ్రీ కొండపల్లి చిన్ని సుబ్బారావు మాట్లాడుతూ వాసవి క్లబ్ సంఘం వారు పేద ప్రజల కొరకై వారి అవసరాల నిమిత్తం ప్రతినిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషదాయకమన్నారు. అదేవిధంగా రానున్న దీపావళి యొక్క విశేషాలు చెప్పి అందరు కూడా జాగ్రత్తగా పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ శ్రీ కొండపల్లి వెంకట సుభాష్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీ కుప్పం వెంకట సుబ్బారావు, వాసవిక్లబ్ బద్వేల్ అధ్యక్షులు అనుములశెట్టి సిద్దయ్య, వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, వాసవిక్లబ్ సెక్రటరీ విన్ బచ్చు వెంకట సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యాన్ని అరికట్టాలి

### కాంగ్రెస్ ఇంఛార్జి ధృవకుమార్ రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మద్యాన్ని అరికట్టాలని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మూలంరెడ్డి ధృవ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓ వైపు ప్రభుత్వం నాణ్యమైన మద్యం ఇస్తున్నామని, చెక్ చేసు కోండి అని యాప్ ని ప్రవేశపెట్టినప్పటికీ మరోవైపు వేంపల్లెలోని ఒక మద్యం షాప్‌లో నకిలీ మద్యం జోరుగా విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. యాప్ నందు మద్యం చెక్ చేసుకుంటే మరో బ్రాండ్ మద్యం చూపిస్తున్నట్లు మండిపడ్డారు. యాప్ లో మాన్షన్ హౌస్ మద్యాన్ని చెక్ చేసుకుంటే ఓల్డ్ అడ్మిరల్ బ్రాండ్ మద్యం చూపిఉస్తుందన్నారు. నకిలీ మద్యం విక్రయిస్తున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన 18 మంది లబ్ధిదారులకు 12లక్షల 35వేల 108 రూపాయల సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా హార్దిక చేయుతను అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుపేదలైన ప్రతి ఒక్కరిని సీఎం రిలీఫ్ సహాయనిది ద్వారా ఆదుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లవోలు సుధాకర్ రెడ్డి, మాదిరెపల్లి సంజీవరెడ్డి, యాపార్ల వెంకట సుబ్బారెడ్డి,లెక్కల జయభారత్ రెడ్డి,యాపరాల చిన్న తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత స్వేచ్ఛా చట్టం అమల్లోకి తేవాలని

(మొదటి పేజీ తరువాయి)

దేశం సనాతన ధర్మం, హిందుత్వం తో ఉన్న దేశమని ఆయన తెలిపారు. మన హిందూ దేశంలో కొందరు అన్యమతాల వారు పేద ప్రజలను మభ్యపెట్టి మతం మారుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మత ప్రచారం ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో హిందువులు అనేవారు కనపడకుండా పోతారని తెలిపారు. మన భారత దేశంలో ఇప్పటికే 14 రాష్ట్రాలలో మత స్వేచ్ఛా చట్టం అమల్లోకి తెచ్చారని, మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూడా మత ప్రచార స్వేచ్ఛా చట్టం అమల్లోకి తేవాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రాంత ధర్మాచార్యుల సదస్సు లో పాల్గొన్న పీఠాధిపతులు అందరం కలిసి కొన్ని తీర్మానాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తీర్మానాలు అన్ని సాధించే విధంగా పీఠాధిపతులం అందరం కలిసి ముందుకు వెళతామని ఆయన తెలిపారు. పీఠాధిపతులు తీసుకున్న తీర్మానాలు భారతదేశ ఐక్యత అఖండత మరియు సాంస్కృతిక గుర్తింపు ధర్మంపై ఆధారపడి ఉన్నందున, దానిని కాపాడుటం ప్రతి పౌరుడి పవిత్ర కర్తవ్యమని ఈ సభ తీర్మానిస్తుంది రాజ్యాంగం మత విశ్వాసం మరియు ఆరాధనకు స్వేచ్ఛను హామీ ఇస్తున్నప్పటికీ బలవంతపు మోసపూరిత లేదా ప్రలోభరితమైన మతమార్పిడులు జాతీయ ఐక్యత మరియు సామాజిక సమరసతపై నేరుగా దాడి చేయడమే. ఇటువంటి మార్పిడులు భారత ఆత్మకు వ్యతిరేకమైన చర్య అని తీర్మానించారు. దేశంలోని ప్రతి పట్టణం, గ్రామంలో స్వామీజీలు, ఆధ్యాత్మిక నాయకులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన మత మార్పిడి నిషేధ చట్టాలు ఏ మతానికి వ్యతిరేకం కావని, అన్ని మతాల పౌరుల సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక స్వేచ్ఛను రక్షించేందుకే ఉన్నాయని ప్రజలకు తెలియజేసే విధంగా తీర్మానించినట్టు వారు తెలిపారు మిగతా రాష్ట్రాలు కూడా మతమార్పిడి నిషేధ చట్టాలను చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. హిందూ దేవాలయాల నిర్వహణ ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేయాలి అవి హిందూ సమాజం చేతనే నిర్వహించబడాలి. పారదర్శకత మరియు భక్తుల సేవకు ప్రాధాన్యత ఇవ్వాలి అని తీర్మానించారు.

# తెలుగువారిలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని నింపిన కవిసార్వభౌముడు 'దుర్భాక'

## – సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుఆచార్య జి.పార్వతి

**పెండ్లిమర్రి,వై.వి.యు.. మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్యోద్యమం కీలక దశలో ఉన్నప్పుడు రాజపుత్ర వీరుడైన రాణా ప్రతాపసింహ చరిత్రను కావ్యంగా రచించి తెలుగువారిలో స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని రగిలించిన కవిసార్వభౌముడు దుర్భాక రాజశేఖర శతావధాని అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శనివారం దుర్భాక రాజశేఖర శతావధాని 138వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా దుర్భాక రాజశేఖర శతావధాని చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఆ తర్వాత సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ దుర్భాక రాజశేఖర శతావధాని చండనృపాల చరిత్ర, వీరమతి, పుష్పావతి వంటి గొప్ప కావ్యాలు రచించడమేకాక రామాయణంలోని 6 కాండలను సీతాకల్యాణం, సీతాన్వేషణం మొదలైన 5 నాటకాలుగా మలిచారని, వృద్ధిమూల సంవాదం అనే సాంఘిక నాటకాన్ని రాశారన్నారు. ఆయన గడియారం వేంకట శేషశాస్త్రితో కలసి 'రాజశేఖర వేంకట శేషకవులు' అనే పేరుతో జంటగా దిగ్విజయంగా అవధానాలు నిర్వహించారన్నారు. అవధాని పంచానన, కవిసింహ, కవిసార్వభౌమ తదితర బిరుదులతో ఆయన సత్కరింపబడ్డారన్నారు. సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ ఆధునికకాలంలో మొట్టమొదట చారిత్రక కావ్యాన్ని రచించిన ఘనత దుర్భాకదేనని, ఆయన స్ఫూర్తితోనే తర్వాత గడియారం వేంకట శేషశాస్త్రి శివాజీ చరిత్రను శివభారత కావ్యంగా రాశారన్నారు. రాయలసీమలో తొలి జంట అవధానులు గడియారం దుర్భాక కవులేనని అన్నారు. మరో సహాయ పరిశోధకులు డా చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ దుర్భాకకవి రాణాప్రతాప సింహచరిత్ర రాస్తున్న సందర్భంలో తానే ప్రతా పసింహున్నని భావించుకున్నారన్నారు. చివరిదశలో పక్షవాతంతో బాధ



పడుతూ కూడా టాడ్ చరిత్రను పద్యకావ్యంగా రచించారన్నారు. గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ దుర్భాకకవి అరవై పైబడిన వయసులో అమరసింహ చరిత్ర అనే మరో చారిత్రక కావ్యాన్ని రచించినట్లు తెలిపారు. ఆయన ప్రొద్దుటూరు మునిపల్ వైస్‌ఛైర్మన్‌గా, మద్రాసు విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యులుగా కూడా పనిచేశారన్నారు. పాఠకుడు, రచయిత కొత్తపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ దుర్భాకకవి రాణా ప్రతాపసింహ చరిత్ర కావ్య విశిష్టతను తెలిపి, అందులోని రెండు పద్యాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీపై అందించే బుడ్డ సెగలను రైతులకు వెంటనే అందించండి.ఆర్డీవోకి వినతి

## కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందించే బుడ్డ శనగలను వెంటనే అందించాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆర్డీవో చిన్నయ్యకి వినతి పత్రాన్ని అందజేస్తూ కోరారు. ఈ సందర్భంగా ధ్రువకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం బుడ్డ శెనగ విత్తుకునేందుకు రైతులకు మంచి అదును ఉందని ఈ అదును పోతే బుడ్డ సెనగ విత్తినప్పటికీ సరైన పంట రాదని పేర్కొన్నారు. సకాలంలో పంట విత్తితేనే పంట రైతులకు చేతి కందుతుందని తద్వారా రైతులకు కూడా బాగుపడతారని పేర్కొన్నారు. ఇప్పటివరకు సబ్సిడీపై అందించే బుడ్డ సెనగలు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు .సబ్సిడీకి అందించే బిడ్డ శనగలను ఇంకా సంబంధిత అధికారులు తీసుకురాకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు కూడా సక్రమంగా కురుస్తున్నాయని ఇప్పుడు రైతుల చేతికి బుడ్డ చేనగలు అందితే వెంటనే విత్తుకునేందుకు అవకాశం ఉందన్నారు. వెంటనే ఈ విష యంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓను కోరారు.ఈ కార్యక్రమంలో పులివెందుల నగర అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల మండ లాధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి, లింగాల మండలాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి, బీసీ సెల్ అద్యక్షులు నాగరాజు,జిల్లా కార్యదర్శి రమేష్, ఆదిల్ పాల్గొన్నారు

# పేద కుటుంబాలు పీ4 విధానంతో బంగారు కుటుంబం

## నిరుపేద కుటుంబానికి అండగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఉమాదేవి

## పీ4 మార్గదర్శిగా నిలిచిన ఉమాదేవి – పీ4 విధానంతో బంగారు కటుంబాలు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** సౌజన్య కుటుంబానికి ఆర్థిక భరోసా, ఉపాధి, పిల్లల విద్యకు హామీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత పాలనలో ఎన్నో పేద కుటుంబాలు పీ4 విధానంతో బంగారు కటుంబాలుగా మారుతున్నాయి. దేశంలోనే ఎక్కడా లేని విధంగా జీరో పావర్టీ లక్ష్యంతో విజనరీ నాయకుడు వేసిన అడుగు ఎన్నో జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జీరో పావర్టీ – పి4 –మార్గదర్శి – బంగారు కుటుంబం' . ఓ నిరుపేద కుటుంబానికి మార్గదర్శిగా నిలిచి.. బంగారు కుటు ంబంగా మార్చేందుకు భూమిరెడ్డి ఉమాదేవి ముందుకొచ్చారు. పులి వెందుల నియోజకవర్గం, పులివెందుల మండలం, కొత్తపల్లి జి పి లోని మోతునూతల పల్లికి చెందినరెడ్డిబోయిన గంగాధర్ అనుకోకుండా మరణించడం జరిగింది. ఇతని కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టింది.కుటుంబ దీనస్థితి విని చలించిపోయిన ఉమాదేవి ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన మహాయజ్ఞం 'జీరో పావర్టీ – పి4 –మార్గదర్శి – బంగారు కుటుంబం' ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలబడ్డారు, డిగ్రీ పూర్తిచేసిన రెడ్డి బోయిన సౌజన్య కు పి4 ద్వారా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. వీటితో పాటు ఈమెకు



ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లాడు వున్నారు. బావిషత్తులో ఈ నలుగురు పిల్లల చదువుకు ఆటంకం లేకుండా అండగా వుంటానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పులివెందుల నియోజకవర్గం యంగ్ ప్రొఫెషనల్ కె పి తిప్పేస్వామి , సి వి ఏ పి టీం గోవర్ధన్, ఫణీంద్ర, కైలాష్, సాయిరాం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన గాలి- ఆరోగ్యమైన జీవనం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం స్వర్ణాంధ్ర బిస్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛమైన గాలి అనే విషయమై మున్సిపల్ కమిషనర్ డి.రాముడు స్కూల్ పిల్లలతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనం తరం నగరి గుట్ట నందు గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మొ క్కలు నాటారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు,వార్డు సచి వాలయ సిబ్బంది,ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# మామిళ్లపల్లె జగనన్న కాలనీలో ట్రాన్స్ ఫార్మర్, కాపర్ వైర్ల చోరీ ప్రజల్లో ఆందోళన

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం, మామిళ్లపల్లె పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో దొంగల దాడులతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి కాలనీ ముందు బాగాన ఉన్న టెలిఫోన్ స్తంభం సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫర్మర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కొల్లగొట్టి అందులోని విలువైన కాపర్ వైర్లు దొంగిలించిన సంఘటన వెలుగులోకి వచ్చింది.శనివారం ఉదయం టవర్‌కు సంకేతాలు అందకుండా పోవడంతో టెక్నీషియన్ పరిశీలనకు వెళ్లగా ట్రాన్స్‌ఫర్మర్ గల్లంతైన విషయం బయటపడింది. వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మొదటిసారి కాదని గతంలో కూడా తరచూ ట్రాన్స్‌ఫర్మర్లు, మోటార్ కేబుల్స్, ఇంటి సామాన్లు,ఇతర కీలక భాగాలు దొంగలించడం జరిగిందని వారు వాపోతున్నారు.ప్రజలు పోలీసులకు ఫిర్యాదులు చేసినా కేసులు నమోదు కాకపోవడం, దర్యాప్తులో నిర్లక్ష్యం, అలాగే రాజకీయ ఒత్తిళ్ల కారణంగా నిందితులు బయటకు వస్తున్నారని ఆరోపిస్తున్నారు. వీధి లైట్లు లేకపోవడం రాత్రివేళల్లో గస్తీలు లేకపోవడంతో దొంగలకు కలసివచ్చే పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెప్పారు.ఇక నీటి సరఫరా కూడా మరో ప్రధాన సమస్యగా మారింది. ఇప్పటికే దొంగలు మోటార్లు, కేబుల్స్ దోచుకెళ్లడంతో కొంతమంది స్థానికులు స్వంత ఖర్చులతో వాటిని మళ్లీ ఏర్పాటు చేసినా, వెంటనే అవి మళ్లీ దొంగలిస్తున్నారని బాధితులు తెలిపారు. "రాత్రివేళల్లో మనం బయటకు రావాలంటేనే భయం వేస్తోంది.



దొంగలు పడితే మనల్ని ఎవరు కాపాడ తారు?" అంటూ ఓ వృద్ధుడు తన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కాలనీలోని ప్రజలు సంబంధిత అధికారులు, పోలీస్ విభాగం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, కాలనీలో భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆంజనేయునికి విశేష పూజలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృతాభిషేకం, సహస్ర నామా ర్చన, అష్టోత్తర శతనామావళి, ఆకు పూజ, దళిత పూజ కైకర్యాల అనంతరం ఆంజ నేయ స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. సందర్భంగా ఆలయ నిర్వాహకులు పండితులు మాట్లా డుతూ , సింహాద్రిపురం గ్రామంలో ఎంతో పురాతనమైన ఆంజనేయ స్వామి ఆల యంలో ప్రతి శనివారం మంగళవారం విశేష పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని అందులో భాగంగా శనివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు శ్రీనివాసచార్య భక్తులకు అందజేశారు.కార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు భక్తులు పాల్గొన్నారు.

## నవధాన్య పంటలో పంట కోత ప్రయోగంలి




**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం ఈ కొత్తపల్లి లో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మోడల్ మేకర్ యామినిలత నవధాన్యాల పొలం లో 5లి5 లో పంట కోత ప్రయోగం చేయడం జరిగింది 5లి5 లో 92.880 కేజీ ల బయోమాస్ వచ్చింది ఒక ఎకరలో 92.880లి162 = 15,046.56 బయోమాస్ రావడం జరిగింది వీటివలన భూమిలో సారవంతం కోసం కర్బన శాతం పెరిగి నేల మంచి పోషకాలతో తయారవుతుంది నేలలో తేమను పట్టి ఉంచే గుణాన్ని కలిగి ఉంటుంది ప్రధాన పంటకు కావాల్సిన అన్ని పోషకాలను అందిస్తుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు కూడా ప్రధాన పంట కంటే ముందు ఇలా చేసుకోవడం మంచి ఫలితాలను అన్నారు అక్కడికి వచ్చిన క్యాడర్స్ కు మరియు రైతులకు పంట కోత ప్రయోగం ఎలా చేయాలి ఎందుకు చేయాలి చేయడం వల్ల ఉపయోగం ఏమిటి అని వివరించడం జరిగింది కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుభాన్ బి,జయలత,ముని లక్ష్మి,రైతు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు

## పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర లో భాగంగా నేడు పులివెందుల పట్టణం లోని లయోలా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వనా చిన్నప్ప ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కళ్యాణి రెడ్డి, వెలవలీ సుధీర్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర లో భాగంగా పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు మరియు ప్లాస్టిక్ ను నిషేధించడం. అని,ప్రకృతి చాలా ముఖ్యమని పచ్చని చెట్లు ఉన్నప్పుడే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని, చెట్లను పెంచడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. అనంతరం ప్రధాన కూడలి వద్దకు ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ నిషేధం పై చిరు వ్యాపారులకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల సిబ్బంది గంగాదేవి , దేవిరెడ్డి హిమజ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## ఆరోగ్యమైన జీవన శైలి కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవన శైలి కోసం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల పరిధిలో మొక్కలు నాటడం, పరిసరాల పరిశుభ్రత, నివేదిత విద్యాశాల విద్యార్థుల చే సైకిల్ ర్యాలీ తో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ రాముడు, నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, మునిసిపల్ కో. ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, కౌన్సిలర్ లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్స్,మెప్మా సిబ్బంది, సచివాలయాల సెక్రటరీ లు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల వారు "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛమైన గాలి" అనే అంశం మీద అవగాహన ర్యాలీ కార్యక్రమం చిన్నరంగాపురంలో 18 అక్టోబర్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామని తెలిపి, గాలి కాలుష్యం వలన కలిగే ఆరోగ్య మరియు పర్యావరణ దుష్ప్రభావాలు గురించి అవగాహన కల్పించారు. గాలి కాలుష్యం వలన కలిగే శ్వాసకోశ వ్యాధులు, గ్లోబల్ వార్మింగ్, వాతావరణం లో మార్పులు వంటి అంశాల గురించి మాట్లాడారు. ఈ గాలి కాలుష్యాన్ని తగ్గించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నేడు "స్వచ్ఛమైన గాలి" అనే అంశం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలలో భాగంగా ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. చెట్లు నాటడం వలన, పరిసరాలు పరిశుభ్రత పాటించటం, చెత్తను చెత్తబుట్ట లోనే వేయటం వలన గాలి కాలుష్యాన్ని తగ్గించవచ్చని చిన్న రంగాపురం గ్రామస్తులకు కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ




అధికారి మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అవగాహన ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, పీడి. డాక్టర్ రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## వక్ఫ్ ఆధీనంలోనే ఉత్సవ టెండర్ నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కీ మైనారిటీ నేతలు వినతిపత్రం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే కడప అమీన్ పీర్(పెద్దదర్గా)దర్గా ఉత్సవాల టెండర్ ని వక్ఫ్ బోర్డు ఆధీనంలోనే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ని మైనారిటీ నేతలు విన్నవించారు. శనివారం కడప లోని జిల్లా కలెక్టరేట్ లో మైనారిటీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు దస్తగిరి, అధికార ప్రతినిధి డా.ఇబ్రహీం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగరంలోని అమీన్ పీర్ దర్గా వక్ఫ్ బోర్డుకు చెందిందని, దర్గా కు సంబంధించి ఏ ఉత్సవమైన వక్ఫ్ బోర్డు అనుమతితో నిర్వహించాలన్నారు. అయితే ఇప్పటి వరకు ఇష్టానుసారంగా ఉరుసు ఉత్సవాలు జరిగాయని, దీంతో వక్ఫ్ బోర్డు ఆదాయానికి గండి పడిందన్నారు. దర్గాకు సంబంధించి ఏపి హైకోర్టు కూడా ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ విషయాన్ని రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు సమాచారాన్ని తెలిపామన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ని కలిసి దర్గాకు సంబంధించిన ఏ ఉత్సవమైన వక్ఫ్ బోర్డు అనుమతితో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. అలాగే ఉత్సవ టెండర్ లు వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో బహిరంగంగా జరగాలని కోరారు. వక్ఫ్ బోర్డుకు ఆదాయంతో పాటు పేద ముస్లిం సమాజానికి ఆసరాగా నిలు స్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ అధికారి హిదా యతుల్లా, వక్ఫ్ బోర్డు అధికారి వసీం అక్రమ్, మైనార్టీ నాయకులు మునీర్, ఖలీమ్, అబ్దుల్, అన్వర్, చాంద్ బాషా, ఇలియాస్, ఇక్బాల్ పాల్గొన్నారు.

## ప్రకృతిని పరిరక్షిద్దాం.. స్వచ్ఛమైన గాలిని అందిద్దాం

### డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** ప్రకృతిని కాపాడి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందిద్దామని డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు.స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం ప్రభుత్వం చేపట్టిన "క్లీన్ ఎయిర్"థీమ్‌లో భాగంగా రామనపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి గురువేశ్వరావు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,విద్యార్థులు, అధికారులతో కలిసి మొక్కల పెంపకం,పర్యావరణ పరిరక్షణపై విధుల్లో సైకిల్ ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని,ప్లాస్టిక్ వాడకాన్ని కూడా పూర్తిగా తగ్గించుకోవాలని సూచించారు. మొక్కలు,చెట్లు లేకపోవడంతోనే రోజు రోజుకు కాలుష్యం పెరిగిపోతుందని ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవితం ఇవ్వాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు కేసీ కెనాల్ డిస్ట్రి బ్యూటరీ కమిటీ చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న), బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రమణ్యం,టిడిపి కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్, పంచాయతీ కార్యదర్శి గురువేశ్వరరావు, సిఆర్పి గుర య్య, ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు,సచివాలయ సిబ్బం పాల్గొన్నారు.

## చెట్లను నాటుదాం వారి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని కాపాడుకుందాం!

### - కలెక్టర్ చేరుకూరి శ్రీధర్ - ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్

**దువ్వూరు. మేజర్‌న్యూస్ :** చెట్లను నాటుదాం వారి సం రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని కాపాడుకుందాం అని రేపటి తరానికి ఆరోగ్య వంతులుగా జీవించేందుకు పకృతి గాలినిఅందజేస్తుంది అని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ - స్వర్ణాంధ్ర అనే నినాదంతో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలోభాగంగా మండల కేంద్రంలో దువ్వూరులో ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రధాన రహదారి మీదుగా మూడు రోడ్ల కూడలి వరకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మండల అధికారులు, టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహించి, అందరూ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్, సుధాకర్ యాదవ్ లు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఒక చెట్టు- ఒక జీవితం అనే నినాదంతో పచ్చదనం పరిశు భ్రత, యొక్క ప్రాముఖ్యతను మరియు విద్యార్థులకు వివరించడం జరిగినది. ప్రభుత్వ సముదాయాల బంగ్లా ఆవరణంలో చెట్లను నాటి వాటిని సంరక్షిం చడంతో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సిటీగా చరిత్ర పుటలలేకి లిక్కించబ డాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తమ తమ గృహాల ముందు చెట్లను నాటడం వల్ల మంచి ఆక్సిజన్ వాయువులు రావడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరం వ్యాధుల బారిన పడకుండా చెట్ల నుండి వచ్చే స్వచ్ఛమైన గాలి వలన మన కుటుంబ సభ్యులు అనారోగ్య బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని అన్నారు. చెట్లను నాటే



కార్యక్రమం ప్రతి ఒక్కరుదత్తత తీసుకొని నాటిన మొక్కల నుసంరక్షిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జె. సుబ్బారెడ్డి , తహసిల్దార్ వై. సంజీవరెడ్డి , వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి , డిపిఓ రాజ్యలక్ష్మి , విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్ , ఎంఈఓ భాస్కర్ ,దువ్వూరు సర్పంచ్ దండు చేన్నరాయుడు, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు మిల్లు శ్రీనివాసులు, దువ్వూరు టిడిపి ఇన్చార్జ్ పాపినేని రాంబాబు, టిడిపి నాయకులు ఎం సురేష్ యాదవ్ , కోనేటి హరినాథ్, అందే శ్రీనివాసులు, కారపు రెడ్డి సంజీవరెడ్డి,పెంచికలపాటి వెంకటసుబ్బయ్య, జేస్తాది ఆశీర్వాదం, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి , నాగరాజు యాదవ్, పంగా సుబ్బరాయుడు, విద్యార్థులు, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి,డాక్టర్ కిషోర్ కుమార్

**చాపాడు మేజర్‌న్యూస్ :** స్వచ్ఛంద్రా – స్వర్ణాంధ్ర కార్యక్రమంను విజయ వంతం చేయాలని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కిషోర్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా చాపాడు మండలంలోని నక్కలదిన్నె పిహెచ్ సి కేంద్రంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛంద్రా దినోత్సవం కార్యక్రమంలో శనివారం అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛంద్రా – స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం జరుగుతుందని నిత్య జీవిత ప్రయాణాన్ని"సాగించేలా అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘువయ్య మాట్లాడుతూ ప్రజలు జరుపునే దీపావళి పండుగను పర్యావరణ రహితంగా జరుపుకోవాలని అన్నారు. హానికర టపాసులు కాల్చకుండా సహజ దీపాల కాంతులతో "పర్యావరణ రహిత" దీపావళిగా జరుపుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. మన అందరం విధిగా ఉండి నడిచి భావి తరాలకు స్పూర్తినిచ్చేలా "స్వచ్ఛమైన గాలిని"మన జాతికి ఇవ్వడంలో మనమందరం భాగస్వాములమవుదామని తెలిపారు.హెల్త్ సూపర్ వైజర్ టి.ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం పెంచడం కోసం మొక్కలు నాటి ఆరోగ్య కరమైన వాతావరణాన్ని రూపొందిద్దాం అన్నారు. స్వచ్ఛమైన గాలిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిద్దాం అని అన్నారు.నడక, సైకిల్ తొక్కడం లాంటి ఆరోగ్యకర జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. మన ఇల్లు శుభ్రంగా ఉంచుకోవాలని, మన గ్రామాన్ని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,




స్వచ్ఛమైన ఆంధ్రా, ఆరోగ్యమైన ఆంధ్ర చేయాలని, చెత్తను చెత్తబుట్టలో వేయాలని,ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని, మన ఊరే మన స్వర్ణాంధ్ర మన చేతులే శుబ్రాంధ్ర, స్వచ్ఛం చేస్తే వ్యాధులు దూరం, శుభ్రమైన వాతా వరణం వ్యాధులు లేని జీవనం, స్వచ్ఛంద్రా లక్ష్యం ప్రతి ఒక్కరి బాధ్యత , అని సిబ్బంది చే నినాదాలు చేయించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘువయ్య సూపర్ వైజర్ టి.ప్రసాద్, భవాని,యంఎల్ హెచ్ పి కీర్తి, ఏ ఎన్ యం లు శోభారాణి, ఆశా కార్యకర్త సావిత్రి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెట్లను నాటండి పర్యావరణాన్ని కాపాడండి

## ప్రిన్సిపల్ డాక్టర్, నారాయణరెడ్డి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** చెట్లను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి నారాయణ రెడ్డి సూచిం చారు.మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్. పి. నారాయ ణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీ రంగస్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా అందరూ కలిసి "స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ" చేసి, పరిశుభ్రతపై అవగాహన పెంపొందిం చుకోవాలని సంకల్పం చేశారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించి "వాహన రహిత దినం" పాటించాలని, సాధ్యమైనంత వరకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటిని సంపద సృష్టించే ప్రాజెక్టులుగా మలచా లన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో బొటానికల్ గార్డెన్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి, ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారి రెడ్డి , అధ్యాపకులు నరసింహారావు, సుధీర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, చిన్నరా యుడు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వామ్యం అయ్యారు.

# శ్రీచైతన్యలో ముందస్తు దీపావళి వేడుకలు

## – కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి దీపాన్ని వెలిగించి వేడుకలను శ్రీకారం చుట్టారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో వివిధ వేషధారణలతో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాటలు, నాటికలు, నృత్యాలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సంతరించుకుంది. అలాగే కరెస్పాండెంట్ మాట్లాడుతూ విధ్యార్థులు క్రాకర్లు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈకో దీపావళి ప్రాముఖ్యతను వివరించారు. కాలుష్య నియంత్రణపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా దీపాల వెలుగుతో పండుగ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

# దేశ సేవలో సైనికుల పాత్ర ఎనలేనిది



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** దేశ సేవలో సైనికుల పాత్ర ఎనలేనిదని, ఎంతో గొప్పదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శనివారం జనసేన నేత హరీష్ తో కలిసి ముతుకూరు గ్రామానికి చెందిన జవాన్ చాపాటి నవీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ రక్షణలో పనిచేస్తూ నవీన్ మృతి చెందారన్నారు. అత్యంత పేద కుటుంబంలో పుట్టి దేశ సేవలో అమరుడైన నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునేలా చేస్తామని, కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. జమ్ముకాశ్మీర్ లోని బారాముల్లా ప్రాంతంలో జవాన్ నవీన్ ఆకస్మిక మృతి చెందారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామచంద్రారెడ్డి, దొంతుసుమన్, మల్లికార్జున, జనసేన నాయకులు శ్యామ్, దేవా, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన గాలితోనే ఆరోగ్యమైన జీవితం

## ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** ప్రస్తుత కాలంలో కాలుష్యం పెరుగుతున్న నేపథ్య ంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యకరమైన జీవితం గడపాలని మండల అభివృద్ధి అధికారి కిరణ్ మోహన్ రావు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛమైన గాలి %-% ఆరోగ్యమైన జీవితం"అనే థీమ్ లో భాగంగా చెన్నూరులో శనివారం ఎంపీడీవో కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు ప్రజా ప్రతినిధులు,అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ చేపట్టారు.బస్టాండ్ వద్ద మానవ హారంగా నిలబడి పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అధికారులు మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ చెత్తను కాల్చకుండా హరిత రాయబారులకు అందించి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని మోటార్ వాహనాల వాడకాన్ని తగ్గించి సైకిల్ వాడితే ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. పర్యావరణం బాగుంటేనే మనమ ందరం క్షేమంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ యాదవ్,నాయకులు విజయభాస్కర్ రెడ్డి,జి.ఎన్. భాస్కర్ రెడ్డి,సర్పంచ్ వెంకటసుబ్బయ్య,దుంప నాగిరెడ్డి,ఆవుల పవన్ కుమార్ రెడ్డి,ఏపీఎం వెంకటే శ్వర్లు, ఏపీఓ శైలజ,ఎంఈఓలు గంగిరెడ్డి, సునీత,పంచాయతీ కార్య దర్శులు రామ సుబ్బారెడ్డి, శివశంకర్,సూపర్వైజర్ సుబ్బరామయ్య, ఐసిడిఎస్ సూపర్వై జర్లు,ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, పిహెచ్సి, సచివాలయ మరియు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచార్య మూలకు 'సాహిత్య కళానిధి ' పురస్కారం

**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి సాహిత్య, కళా, ఆధ్యాత్మిక రంగాలకు చేస్తున్న విశేషమైన కృషికి గుర్తింపుగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్, హైదరాబాద్ వారు 'సాహిత్య కళానిధి' జాతీయ లెజెండరీ పురస్కారాన్ని ప్రకటించినట్లు సంస్థ అధ్యక్షులు బిక్కి కృష్ణ మల్లికార్జున రెడ్డిని ఆహ్వానించారు. ఈ పురస్కారాన్ని మల్లికార్జున రెడ్డి 2025 అక్టోబర్ 19వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో అందుకోనున్నారు. కవిగా, రచయితగా, విమర్శకునిగా మల్లికార్జున రెడ్డి ఇప్పటికే 20 పైగా పుస్తకాలు రాశారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా, కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులుగా చేసిన సాంస్కృతిక,సాహిత్య,కళా సేవలు గుర్తింపదగినవి. మల్లికార్జున రెడ్డి బ్రౌన్ గ్రంథాలయం బాధ్యునిగా,సంచాలకునిగా వైయస్సార్ కడప జిల్లా చరిత్ర,సంస్కృతి,సాహిత్యాలకు సంబంధించిన 25 గ్రంథాలకు సంపాదకత్వం వహించి కడప జిల్లా చారిత్రక, సాహిత్య అంశాలను అక్షరబద్ధం చేసి గ్రంథాలుగా వెలుగులోకి తేవడమే కాకుండా మరో 25 గ్రంథాలకు సంపాదకత్వం వహించారు. ఆయన రాసిన సాంఘిక నాటికలన్నింటిని యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగం రంగస్థల విద్యార్థులు ప్రదర్శించారు. తాను సదస్సులు నిర్వహించడమే కాక అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సుల లో పాల్గొని విలువైన పత్ర సమర్పణలు చేశారు. ఆయన రాసిన 150 కి పైగా పైగా సాహిత్య వ్యాసాలు వివిధ పత్రికల్లో ప్రచురిత మయ్యాయి. 2023లో మల్లికార్జున రెడ్డి చేస్తున్న సాహిత్య కృషికి తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయిలో 'గిడుగు' పురస్కారం,న్యూఢిల్లీ యు జి సి వారు ఆయనకు 10 లక్షల రూపా యలతో కేటాయించిన ప్రాజెక్టు రాయలసీమ నాటకం-చారిత్రక అధ్యయనం అనే పరిశో ధనకు 2023లో ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టా త్మకంగా నిర్వహించే నంది నాటకో త్సవాల్లో నంది అవార్డు, నాటక రంగానికి చేస్తున్న సేవలకు 2025 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వారి కందుకూరి' విశిష్ట పురస్కారం స్వీకరించారు.నటునిగా ఆయన ప్రతిభకు చదువుల సాహిత్య వేదిక 'నటభూషణ' బిరుదుతో సత్కరించింది. ప్రొద్దుటూరు పల్లవి ఆర్ట్స్ వారి' కళా రత్న 'పురస్కారం, ఒంగోలు పీఎం కెఎం ఫైన్ ఆర్ట్స్ వారి 'సేవా రత్న పురస్కారం, కవితా విద్యా సాంస్కృతిక సేవా సంస్థ వారి జానుమద్ది విమర్శ పురస్కారం, దోమా వెంకటస్వామి గుప్త సాహిత్య పురస్కారం ,హైదరాబాద్ జానపద సాహిత్య పరిషత్ వారి పురస్కారం మొదలైనవి అందుకున్నారు.

## పోలీస్ స్టేషన్ పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమం

### స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త తొలగింపు



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెన్నూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి స్టేషన్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు,చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం ద్వారానే స్వచ్ఛమైన గాలి ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ కొద్ది సమయం కేటాయించి తమ పరిసరాల్లోని చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టిన

### – నీలాపురం వైఎస్ఆర్ సీపీ నాయకులు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని నీలాపురం గ్రామ పంచాయతీలో వైయస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉత్సాహంగా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రైవేటీకరణ జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్య అందనంత దూరం అవుతుందని, ఫీజులు భరించలేనంత అవుతాయని, ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం దూరం అవుతుందని, ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని, లక్ష కోట్లు విలువ చేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కావున వెంటనే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు ముడుమాల శివశంకర్ రెడ్డి, మలిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ పల్లె రామయ్య, మలిరెడ్డి రామ మునిరెడ్డి,కోటా విశ్వనాథ్ రెడ్డి, బండి ప్రసాద్ రెడ్డి, సంజీవ గాంధీ,కంసల ఓబులేసు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బుడ్డా వెంగళ రెడ్డి పుస్తక పరిచయ సభ

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందున్న శ్రీ కోదండ రామాలయం లో ఆదివారం ఉదయం 10 గంటలకు మహాదాత బుడ్డా వెంగళ రెడ్డి పుస్తక పరిచయ సభ రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎస్.హరీంద్రనాథ్ అధ్యక్షత వహిస్తారు.రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.ఆత్మీయ అతిథిగా ఎమ్మెల్సీ ఎం. రామచంద్రారెడ్డి పాల్గొంటారు. విశిష్ట అతిథులుగా ఉయ్యాలవాడ బుడ్డా వెంగళ రెడ్డి వారసులు బుడ్డా విష్ణువర్ధన్ రెడ్డి, ఉయ్యాలవాడ పుస్తక రచయిత కుమ్మరి దస్తగిరి హాజరవుతారు. గౌరవ అతిథులుగా రాయలసీమ కార్మిక కర్షక సమితి అధ్యక్షులు సీహెచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మోపూరి బాలకృష్ణారెడ్డి, ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లయన్ కె.చిన్నపరెడ్డి ఆర్.సి.పి కార్యదర్శి ఎన్.రవి శంకర్ రెడ్డి హాజరవుతారు.అలాగే శ్రీ కోదండ రామాలయం ధర్మకర్త దేసు వెంకటరెడ్డి,రెడ్డి సేవా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి,లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు డాక్టర్ ఆర్. రంగనాథరెడ్డి, నగర ప్రముఖులు పోతుల వెంకటరామిరెడ్డి లు గౌరవ అతిథులుగా పాల్గొంటారు. తెలుగు ఉపాధ్యాయులు జీవి సాయి ప్రసాద్ పుస్తక సమీక్ష చేయనున్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు

## ఎన్ఎస్ఎస్ అధికారిణికీ ఉత్తమ అవార్డు లభ్యం

### – హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారిణి డా.మల్లేశ్వరమ్మ కు ఉత్తమ అవార్డు లభించింది. ఈ అవార్డును వైవియూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్, రిజిస్ట్రార్ పద్మా, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు. అలాగే శాలువ కప్పి, ప్రశంస పత్రం, మెమోంటో అందజేశారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర మాట్లాడుతూ తమ కళాశాలకు వరుసగా మూడు సార్లు ఎన్ఎస్ఎస్ విభాగానికి ఉత్తమ అవార్డు రావడం హర్షణీయం అని అన్నారు. అంతేకాకుండా అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసి అవార్డు గ్రహీత డా.మల్లేశ్వరమ్మ కు అభినందనలు తెలిపారు.

## మహానందిపల్లె యం,పి.పీ స్కూల్ లో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పై ప్రతిజ్ఞ, ర్యాలీ




**కలసపాడు:మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని మహానందిపల్లె మండల ప్రాథమిక పాఠశాలలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, లో భాగంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతరం గ్రామ వీధులలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది మొక్కలను నాటడం తో పాటు మొక్కలను పెంచడం కోసం ప్రత్యేక దృష్టి తో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర గురించి నినాదాలు చేయడం జరిగినది విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ముందుకు వచ్చి కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ఆశయాన్ని నెరవేర్చుకు నేందుకు ప్రజలు ప్రభుత్వ అధికారులు,ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాఠశాల,ప్రధానోపాధ్యాయుడు, ఈరి బాల జోజి మహానందిపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి వసంతకుమారి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పలువురు నాయకులు కార్యకర్తలు యువత మహిళలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై సైకిల్ ర్యాలీ

### – శుభ్రతే సేవా, ప్లాస్టిక్ వినియోగం మానండి
### – పరిశుభ్రమైన గ్రామమే ఆరోగ్యకరమైన గ్రామం




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. పర్యావరణాన్ని పరిరక్షిం చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు. అలాగే వ్యక్తిగత శుభ్రత ఆరోగ్యానికి మంచిదని, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలన్నారు. సైకిల్ ర్యాలీలో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 22న స్టేట్ టీచర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** స్టేట్ టీచర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఈనెల 22తేదీన మైదుకూరు ఎంఆర్సి లో జరుగుతుందని మైదుకూరు రీజియన్ కన్వీనర్ కె.వెంకటేశ్వర రాజు తెలిపారు. వెంకటేశ్వరరాజు అధ్యక్షతన స్థానిక ఎంఆర్సిలో శనివారం జరిగిన సమావేశంలో నిర్ణయించారు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ కూశెట్టి పాలకొండయ్య మాట్లాడుతూ బోధనేతర పనులు ఉపాధ్యాయులకు తీసివేయాలని,4 డైలీ అలావెన్సులు విడుదల చేయాలని,పిఆర్సి కమిటీ వేయాలని,ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యాపరాల వెంకట సుబ్బయ్య,జిల్లా అసోసియేట్ అద్యక్షులు జి.వి మల్లేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బి. కె సురేష్ ఎస్టీయు నాయకులు . చంద్రశేఖర్, రమణయ్య, ఈశ్వరయ్య, నాగేంద్ర, రమేష్,విజయ్,కిరణ్,నారాయణ ప్రసాద్, నాగరాజు, సురేంద్ర నాయక్, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంపద సృష్టితో అభివృద్ధి-మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటరమణయ్య



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీలో ఆదాయ మార్గాలను సృష్టించుకోవడం ద్వారా వచ్చే నిధులతో అభివృద్ధి పనులు సాధ్యమవుతాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రమణయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ , ఓ ఎస్ ఆర్ సిబ్బంది, కార్యదర్శులు ఇంజనీరింగ్ సహాయకులు సర్పంచ్ లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పన్నుల వసూల ద్వారా రాబడి పెంచుకోవాలని సూచించారు. అనంతరం వీరికి తగు సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో ఉప మండల అధికారి రహంతుల్లయ్య తో పాటు గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జస్టిస్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.. ఎం ఆర్ పి ఎస్




**కలసపాడు మేజర్‌న్యూస్ :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు ప్రకారం కలసపాడు మండల ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి , ఎం ఈ ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ కలిసి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద దాడిని నిరసిస్తూ కలసపాడు సెంటర్ నుంచి ఎమ్మార్వో ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో మధురవానికి చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని,అలాగే ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చర్య తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమం లో కలసపాడు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఒద్దే పోగు తిమోతి,ఉపాధ్యక్షులు కిన్నెర కిరణ్, ఎం ఈ ఫ్ అధ్యక్షులు సగిలి ప్రసాద్, ఎం ఆర్ పి ఎస్ మండల అడ్వైసర్ సగిలి రాయప్ప,గుడిమే సుదర్శన్,ఎస్ సి సెల్ కార్యదర్శి సత్యం,ఓబులేసు , నవీన్,ప్రవీణ్, ఏబెల్, పాల్గొన్నారు.

## పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిది



కలసపాడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలకు ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కుల ను బద్వేల్ తాలూకా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు సహకారంతో కలసపాడు మండలం రాజుపాలెం పంచాయతీ బ్రాహ్మణ పల్లె గ్రామానికి చెందిన మూలింటి వెంకట సుబ్బారెడ్డి 57800 కవలకుంట్ల మహేశ్వర్ రెడ్డి 84600 నిమ్మకాయల సాయి రెడ్డికి 24000 మొత్తం 166400 రూపాయల చెక్కులను రాచెరువు చైర్మన్ అన్నా రెడ్డి శ్రీనివాసరెడ్డి రాజుపాలెం కాసిం మండల అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో అందించడం జరిగినది ఇందుకు ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు

## చెస్ ఆటలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

**పాఠశాల ప్రిన్సిపాల్ వి. నిర్మల**



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా మైదుకూరు మండలానికి చెందిన మహాత్మజ్యోతిబాపూలే వెనకబడిన తరగతుల బాలికల సంక్షేమ పాఠశాలలోని విద్యార్థులు 13వతేదీన అన్నమయ్య జిల్లాలోని చిన్నమండెం ప్రాంతంలో జరిగిన స్కూల్ గేమ్స్ పెడరేషన్ అండర్19 వాలీబాల్ జిల్లా స్థాయిలో తమ ప్రతిభను కనబరిచిన 10వ తరగతి విద్యార్థినులు కె.చిట్టి, ఆ.శ్రావ్య, ఎస్. గాయత్రి,ఎం.చరిత లు రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వడం జరిగినది, అదేవిధంగా 17 వ తేదీన కడప జూనియర్ బాయ్స్ కాలేజ్ స్కూల్ గేమ్స్ పెడరేషన్ అండర్19 చెస్ పోటీల నందు యం.పల్లవి జిల్లా స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. వీరిని ప్రధానోపాధ్యాయురాలు వి.నిర్మల విద్యార్థులను మరియు పిల్లలను స్థాయికి ఎంపిక అయ్యే విధంగా తీర్చిదిద్దిన పిఈటి ఉపాధ్యాయురాలు శైలజను అభినందించడం జరిగినది.

## పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడం సరికాదు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్య ను దూరం చేయడం సరికాదని వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లెల రాజారామ్ రెడ్డి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి అన్నారు. శనివారం వారు మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని ఖాదరాబాద్ గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీ లను తీసికొని వచ్చి 5 కళాశాలల నిర్మాణం పూర్తి చేసి, మిగిలిన వాటిని కూడా కొంత వరకు నిర్మిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటి నిర్మాణం పూర్తి చేయకుండా, పిపిపి విధానం అంటూ ప్రవేట్ పరం చేస్తున్నారని వివరించారు. దీని వలన విద్య ప్రవేట్ పరం అయ్యి పేద, మధ్య తరగతి విద్యార్థుల డాక్టర్ కల కల్ల అవుతుందని తెలిపారు. కావున ఈ విధానాన్ని త్రిప్పికొట్టే చర్యలలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతకాలతో ప్రభుత్వానికి నిరసన తెలపాలని సూచించారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బద్వేల్ పట్టణంలో సైకిల్ ర్యాలీ

### చెట్లను నాటుదాం స్వచ్ఛమైన గాలికి కొరకు పాటుపడదాం..

### బద్వేల్ రెవిన్యూ డివిజినల్ అధికారి చంద్రమోహన్, బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప, మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి





**బద్వేల్, మేజర్‌న్యూస్:** చెట్లను నాటుదాం స్వచ్ఛమైన గాలికి కొరకు పాటుపడదామని బద్వేల్ రెవిన్యూ డివిజినల్ అధికారి చంద్రమోహన్, బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప, మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బద్వేల్ పట్టణంలో క్లీన్ ఎయిర్ కార్యక్రమాన్ని చేపట్టిన సైకిల్ పైఆర్డీవో చంద్రమోహన్ పొల్యూషన్ తగ్గిస్తాం స్వచ్ఛమైన గాలి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడదాం అంటూ స్థానిక జిల్లా పరిషత్ స్కూల్ వద్ద నుండి ప్రధాన రహదారుల వెంబడి కొనసాగిన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముఖ్య ఉద్దేశం ప్రజా రవాణాను ప్రోత్సహించడం, పరిశ్రమలలో స్వచ్ఛమైన ఉత్పత్తి పద్ధతులు అవలంబించడం గాలి కాలుష్యాన్ని నివారించుటకై ప్రజల్లో అవగాహనపై సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. ప్రస్తుతం ప్రజా రవాణాలో భాగంగా ప్రతి ఒక్కరూ విద్యుత్ బైకులను కారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు ఇస్తుందని గృహ గృహ అవసరాల నిమిత్తం విద్యుత్ కొరకై సోలార్ ప్లాంట్. విండో ప్లాంట్ ఏర్పాటు చేసుకొని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలను సద్వినియోగపరుచు కోవాలన్నారు. రాబోయే రోజులలో పెట్రోల్ డీజిల్ వాహనాలు కనుమరుగవుతాయని ప్రతి ఒక్కరు విద్యుత్ ఆధారితమైన వాహనాలు రాయితీలతో ఎక్కువ లభ్యమవుతున్నాయి కాబట్టి రానున్న రోజులలో కాలుష్యం పరాల నుంచి స్వచ్ఛమైన గాలి లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ర్యాలీలో భాగంగా బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి. బద్వేల్ గోపవరం మండల రెవెన్యూ అధికారులు ఉదయ భాస్కర్ రాజు త్రిభువన్ రెడ్డి. బద్వేల్ రూరల్ అర్బన్ సీఐలో ఎస్ఐ లతోపాటు, మరియుహెల్త్, పంచాయతీరాజ్, మెప్మా, సచివాలయం సిబ్బంది అధికారులు, మేధావులు, విద్యావంతులు, ప్రజలు రెవెన్యూ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది వివిధ ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాపాడులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం చాపాడు గ్రామ పంచాయతీ నందు శనివారం టీడీపీ మండల అధ్యక్షులు పల్లవోలు సుధాకర్ రెడ్డి, ఎంపీ డీఓ వీరాకిశోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనంపై స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమము నందు అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ పి. వి. సుధాకర్ రెడ్డి,ఎంపీడీఓ వీర కిశోర్, సిద్ధారెడ్డిపల్లె రేషన్ డీలర్ బి. ప్రతాప్ రెడ్డి,డీలర్ రామ చంద్రా రెడ్డి, టీడీపీ చాపాడు టీడీపీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, మరియు మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాల పరిశీలన



**ఎర్రగుంట్ల, మేనేజర్‌న్యూస్:** దీపావళి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక కడప రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటైన టపాసుల విక్రయ కేంద్రాలను తహసిల్దార్ శోభన్ బాబు పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటరమణయ్య, మున్సిపల్ కమిషనర్ శేషఫణి, సీఐ విశ్వనాథరెడ్డి, కమలాపురం అగ్నిమాపక శాఖ అధికారిలు ఉనారు. ఇక్కడ తాత్కాలిక ఏర్పాటు అయినా టపాసుల దుకాణాలలో ఆది, సోమవారాలలో టపాసులు అమ్మనున్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా విక్రయ కేంద్రాలు ఏర్పాటు అయ్యాయా లేదా అన్న అంశాలపై అధికారులు పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా వారు వ్యాపారులతో మాట్లాడుతు ప్రతి దుకాణంలో భద్రత ప్రమాణాలను పాటించాలంటూ వ్యాపారులకు సూచించారు. నిబంధనల మేరకు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరైనా నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జీఎస్టీ 2.0 పై అవగాహన పెంచుకోవాలి

**జెండా ఊపి బైక్ ర్యాలీ – సీఐ టి.నరసింహులు**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. శనివారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తో కలిసి జెండా ఊపి అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వాహనాలపై జీఎస్టీని తగ్గించిందని, తద్వారా వినియోగదారులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. రవాణా, లాజిస్టిక్ రంగాలకు పెద్దపీట వేససిందని, ఈ రంగాలకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ అందించినట్లు తెలిపారు. అలాగే పునరుత్పాదక శక్తి పరికరాలపై జీఎస్టీ తగ్గింపుతో కొత్త శకానిక నాంది పలికారన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా తగ్గించిన ధరలతో ప్రజలకు ఎంతో ప్రయోజకరమని వెల్లడించారు. వీటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పోలిసు, రోడ్డు రవాణా శాఖల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, కొండాపురం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# రాజకీయాలను సామాన్యులకు చేరువ చేసింది తెదేపానే

**- లక్షల మంది కార్యకర్తల సుదీర్ఘ ప్రస్థానం తెదేపాతోనే - కొత్త తరాన్ని ఆకట్టుకోవడం, పాత తరాన్ని నిలబెట్టుకోవడం చంద్రబాబు విశిష్టత - బీటెక్ రవి సారథ్యంలో మున్సిపాలిటీని కైవసం చేసుకుంటాం - మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూగుంట్ల మధుసూదన్ రెడ్డి**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాజకీయ చైతన్యం పేరుతో రాజకీయాలను సామాన్యులకు చేరువ చేసి, లక్షల మంది కార్యకర్తల సుదీర్ఘ ప్రస్తానంతో, కొత్త తరాన్ని ఆకట్టుకోవడంలోనూ మరియు పాత తరాన్ని నిలబెట్టుకోవడంలో చంద్రబాబు ఆధ్వర్యంలోని తెలుగుదేశం పార్టీ ప్రత్యేకత అని, పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి నాయకత్వంలో మున్సిపాలిటీని కైవసం చేసుకుంటామని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల కాలంలో పులివెందుల మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రెండు పార్టీలకు చెందిన నాయకులు భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తుండగా టిడిపి కి సంబంధించి మధుసూదన్ రెడ్డి తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినటువంటి పులివెందుల మున్సిపాలిటీలో అధిక మొత్తంలో నిధులు ఖర్చు చేసినప్పటికీ అనాలోచిత నిర్ణయాలతో అవగాహన లోపంతో నేటికీ మున్సిపాలిటీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో ముందుకెళ్తామని, తరాలనాటి ఎర్రబల్లి చెరువుకు నీటిని తరలించే సమస్యకు పరిష్కారం చూపిన బీటెక్ రవి ఆలోచనలకు అనుగుణంగానే పులివెందుల మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించి క్లీన్ మున్సిపాలిటీగా రూపొందిస్తామని, రాజకీయ పార్టీల సమావేశాలకు జనాన్ని తరలించే సంస్కృతి తెరదించి చైతన్య రథం తో జనం మధ్యకి వెళ్లిన కారణజన్ముడు ఎన్టీఆర్ ఆశయాలలో భాగంగా సైకిల్ ద్వారానే పులివెందులలో గడపగడపకు చేరుకుని ఈ ప్రాంత ప్రజల సమస్యలను దూరం చేసి సంక్షేమానికి చేరువ చేస్తామని, రానున్న మున్సిపల్ ఎన్నికలలో జడ్పిటిసి ఫలితాలే పునరావృతం అవుతాయని మున్సిపల్ ఎన్నికలలో విజయం



ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా బీటెక్ రవి ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారిని సమన్వయపరచుకొని తెలుగుదేశం పార్టీ శ్రేణులు శ్రమిస్తాయని తెలియజేశారు.

## అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం అధ్యక్షుడిగా కొప్పరపు శివ కేశవ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల శాఖ అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం అధ్యక్షుడిగా అద్వకేట్ కొప్పరపు శివ కేశవ ను నియమించినట్లు అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం జాతీయ కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు అద్వకేట్ వాండ్రాసి పెంచలయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పరపు కేశవ మాట్లాడుతూ నిత్యం అయ్యప్ప భక్తుల అభ్యుదయానికి కృషి చేస్తూ అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే అఖిలభారత అయ్యప్ప భక్తుల సంఘం బలోపేతం చేస్తానని తనను మండల అధ్యక్షుడిగా నియమించిన జాతీయ కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు అద్వకేట్ వాండ్రాసి పెంచలయ్య కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత- మున్సిపల్ కమిషనర్ శేష ఫణి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పర్యావరణం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ లో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో తక్కువ కాలుష్యాన్ని కలిగించే పతాకులు మాత్రమే ఉపయోగించి మన చుట్టూ ఉన్న వాతావరణం స్వచ్ఛంగా ఉండేలా కృషి చేయాలని మనం శుభ్రత హరితకు మార్గదర్శకులుగా నిలుద్దామని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పుల్లయ్య, శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ స్కూల్ లో దీపావళి సంబరాలు

**నరకాసుర వద నాటిక, మైమ్ తో విద్యార్థుల ప్రతిభ**

**పిల్లల భద్రతకు తగిన జాగ్రత్తలు - కరస్పాండెంట్ అనంతరెడ్డి..**



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు వైభవంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో టపాసులు కాల్చి, విద్యార్థుల ప్రదర్శనలతో సందడి చేకూర్చారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అనంతరెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రాముఖ్యతను వివరించారు, దీపావళి అనేది నెగటివిటీపై పాజిటివిటీ, అంధకారంపై వెలుగు విజయం సాధించిన పండుగ, ఈ రోజు మనమందరం మన లోపలనున్న నరకాసురుడిని, అంటే ద్వేషం, అసూయ, అహంకారం వంటి చెడు భావాలను తొలగించి, ప్రేమ, క్షమ, సహనంతో కూడిన విలువలను అలవరచుకోవాలని చెప్పారు, పండుగ సందర్భంగా పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి, పర్యావరణాన్ని కాపాడుతూ, భద్రతా చర్యలు పాటిస్తూ దీపావళిని హర్షాతిరేకాలతో జరుపుకోవాలని సూచించారు, విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే భాగంగా, 6వ మరియు 7వ తరగతి విద్యార్థులు నరకాసుర వధ నాటికను చక్కగా ప్రదర్శించారు, 2వ తరగతి విద్యార్థులు దీపావళి పండుగ అంశంపై మైమ్ ప్రదర్శన చేసి, అందరి ప్రశంసలు అందుకున్నారు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని ఆసక్తికరంగా వీక్షించి, విద్యార్థుల కృషిని అభినందించారు..

## దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**పెద్దపోతుల రామాంజనేయులు మనసు మేలిమి బంగారం**

**వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ రఘునాథరెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** బంగారువ్యాపారంలోగాని, రియల్ ఎస్టేట్ రంగ ంలో గాని నీతినిజాయితీ, విలువలతో కూడిన విలక్షణమైన వ్యక్తిత్వం గలిగి నవాడిగా, నిగర్వి, నిరాడంబరుడిగా, అనాథలకు, అభాగ్యులకు తనవంతు చేయూతనందించే సేవాతత్పరుడిగా పేరుగాంచిన పెద్దపోతుల రామాం జనేయులు చిరస్మరణీయుడని, ఆయన స్మారకార్థం వారి కుమారుడు పెద్ద పోతుల పవన్ కుమార్ దివ్యాంగులకు చేయూత నందించడం అభినం దనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘు నాథరెడ్డి పేర్కొన్నారు.స్థానిక అమ్మవారిశాల వీధిలో ప్రముఖ స్వర్ణకారుడిగా పేరుగాంచిన రామాంజనేయ జ్యువెలర్స్ అధినేత స్వర్గీయ పెద్దపోతుల రామాం జనేయులు ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాం గుల కమ్యూనిటీ భవనలో ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి వారి కుమారుడు పవన్ కుమార్, శిష్యుడు గంగినాయుడు తదితరులు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండునిమిషాల పాటు మౌనం పాటిం చారు.సందర్భంగా పవన్ కుమార్ 20 మంది దివ్యాంగుల కుటుం బాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వికలాం గులసంఘం అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, స్వర్ణకారులు పెద్దపోతుల పవన్ కుమార్, గంగినాయుడు, కంచర్ల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర-విహెచ్సి వైద్యాధికారి శ్రీనాథ్ రెడ్డి




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** స్థానిక మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు. ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకి ఈనెల థీమ్ క్లీన్ హెయిర్ మీద అవగాహన కల్పిస్తూ దగ్గర ప్రాంతాలకి వాహనాలు వినియోగించ కుండా కాలినడకన,సైకిల్ ను వినియోగించడం ద్వారా కొంతవరకు కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పరిశ్రమలు ఉండే ప్రాంతాలలో కాలుష్యం వలన ఊపిరితిత్తులకు వచ్చే ఆరోగ్య సమస్యల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నాగేశ్వర్, సీనియర్ అధ్యాపకులు శాంతప్ప, కళాశాల అధ్యాపకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థిగా అభినందనలు పొందిన ఖుషి మహమ్మద్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రిన్సిపల్ కళాశాల బోధన బోధ నేతర సిబ్బంది "సూపర్ జి.ఎస్.టి.-సూపర్ సేవింగ్స్" పోటీల్లో సత్తా చాటిన కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి) (ఆర్ట్స్ కళాశాల) మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఖుషి మహమ్మద్ ను ప్రిన్సిపాల్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందిస్తూ పత్రికా ప్రకటన చేసారు. ఈ నెల 16వ తేదీన కళాశాల తరపున మన దేశ గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ లను కలిసి కర్నూలులో జరిగిన "సూపర్ జి.ఎస్.టి.-సూపర్ సేవింగ్స్" విజయోత్సవాల్లో పాల్గొని, ఆ పోటీల్లో తన సత్తా చాటి, వారిచేత ఉత్తమ విద్యార్థిగా అభినందనలు పొందిన ఖుషి మహమ్మద్ ను (మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని) కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.రవీంద్రనాథ్ అభినందించారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు కలిసి ఆ విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.రమేష్,



అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమణ రావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డా.సాయి రమేష్ జన్మదిన వేడుకలు.



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ డా.సాయి రమేష్ బర్త్డే ను పురస్కరించుకొని కడప శివారు బృందా ఓల్డ్ ఏజ్ హోమ్ నందు అన్నదాన కార్యక్రమాన్ని స్టేట్ చైర్మన్ (అడ్మిన్)మద్దెల. సురేష్ బాబు, కడప డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎన్.కె.గ్రూప్ అధినేత కిషోర్, జనరల్ సెక్రటరీ సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది అనంతరం, స్టేట్ చైర్మన్ మద్దెల. సురేష్ బాబు మాట్లాడుతూ,, కడప జిల్లాలో దాదాపు 90 % వాటర్ ప్లాంట్ లలో ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా వాటర్ బాటల్స్ తయారు చేస్తున్నారని, ఫలితంగా జిల్లాలో వైరల్ ఫీవర్స్, బ్లడ్ ఇన్ఫెక్షన్ ఎక్కువవుతున్నాయని, వాటిని నిర్మూలించి ప్రజలకు నాణ్యమైన, నీరు అందించేందుకు, వాటర్ ప్లాంట్స్ పై త్వరలో ది కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ప్రీతినిధుల బృందం ఉక్కుపాదం మోపబోతుందని పేర్కొన్నారు..అనంతరం నూతనంగా ఎన్నుకోబడ్డ నాయకులకు జిల్లా చైర్మన్ కిషోర్ ఐడి కార్డు మెంబర్షిప్ సరఫికెట్ల్ను, నేషనల్ చైర్మన్ డా!సాయి రమేష్ అజ్ఞానుసారం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ రావ్, బాలకృష్ణ, చలపతి, రాకేష్ వర్మ, నౌషాద్ బాషా, రాధాకృష్ణ, సుబ్బారెడ్డి, శివకుమార్, ఈశ్వర్, చంద్రశేఖర్, సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లా చైర్మన్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం బర్త్డే కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలా సంబరాలు చేసుకొన్నారు.

## సాంకేతిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులతో కడప నగరంలోని రైల్వే కాలనీ మేరీ నగర్ లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సాంకేతికత అక్షరాస్యతపై కాలనీ వాసులకు విద్యార్థులు డిజిటల్ పేమెంట్ ఫోన్ పే, వాట్సాప్, యూట్యూబ్, కంప్యూటర్, ఈ-మెయిల్ ఇంటర్నెట్,సోషల్ మీడియా మొబైల్ ఇంటర్నెట్ డిజిటల్ పరికరాలను సరిగ్గా ఉపయోగించడం గురించి కాలనీవాసులకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించడమైనదని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ చెప్పలి రాజ రావు తెలిపారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ విద్య సాంకేతిక పరిజ్ఞానం ఈ గవర్నెన్స్ గ్రామీణ ప్రాంతాల్లో అలవర్చు కోవాలని తెలపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



పులివెందుల, మేజర్‌న్యూస్ : 2010 సంవత్సరంలో జేఎన్టీయూ కాలేజ్ మొదటి బ్యాచ్ పూర్తి చేశారని ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని ఇప్పుడు చదివే విద్యార్థులు కూడా వీరిని ఇన్స్పిరేషన్ గా తీసుకొని మంచి పొజిషనుకు రావాలని హెచ్ఓడి మురళి ఆకాంక్షించారు. పులివెందులలోని జేఎన్టీయూ కాలేజీలో నిర్వహించే సర్వజ్ఞ 2కె25 చివరి రోజులో భాగంగా వివిధ టెక్నికల్ మరియు వర్క్ షాప్‌లో పాల్గొన్నటువంటి విద్యార్థులు వారిలో గెలుపొందిన వారికి, పూర్వ విద్యార్థులైనటువంటి మొదటి బ్యాచ్ విద్యార్థులు పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. మా రోజుల్లో మొబైల్స్ కూడా సరిగా లేవని ఇప్పుడు ఉన్నటువంటి విద్యార్థులకు అన్ని వసతులు సంపూర్ణంగా ఉన్నాయని వాటన్నిటిని ఉపయోగించుకొని ఇంకా మంచి అవకాశాలను అందిపుచ్చుకునే వెసులుబాటు ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్ కె శేషమేశ్వరమ్మ, డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి. డా.. మురళి, కో కన్వీనర్స్ డి అర్. ఎస్ రాధాకృష్ణ మరియు డి ఆర్‌యస్. జెస్సికా సరిత, కోఆర్డినేటర్స్ మహేంద్ర రెడ్డి, ముని లావణ్య చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## సిబ్బందికే నాణ్యమైన భోజనం

# రోగులకు మాత్రం నాన్యత లేని భోజనం

**రిమ్స్ కడప, మేజర్‌న్యూస్:** కడప నగర శివార్లలో రిమ్స్‌కు దగ్గర ఉన్న ప్రముఖ పుష్పగిరి ఐ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదని పలువురు రోగులు, వారి బంధువులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బందికి మాత్రం మంచి నాణ్యమైన భోజనం, వివిధరకాల కూరగాయలు అందిస్తుండగా, రోగులకు మాత్రం నీరసంగా, నాణ్యతలేని ఆహారం వడ్డిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఆరోగ్యశ్రీ సేవలతో నడిచే ఆసుపత్రుల్లో రోగులకు ఉచితంగా, ఆరోగ్యానికి అనువైన భోజనం అందించాల్సి ఉంటుంది. కానీ, పుష్పగిరిలో ఈ నియమాలు పాటించకపోవడం దురదృష్టకరమని పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “రోగులు రికవరి అవ్వాలి అంటే ఆహారమే మందుగా పని చేయాలి. కానీ ఇక్కడి పరిస్థితి చూస్తే, ఆహారం వల్లే మరింత అనారోగ్యం కలుగుతుంది” అని ఓ రోగి బంధువు వాపోయారు. ఆసుపత్రి సిబ్బందికి కూరలు, నాణ్యమైన భోజనం ఉచితంగా అందించబడుతుండగా, అదే సమయంలో రోగులకు తక్కువ నాణ్యత కలిగిన, రుచి లేని ఆహారం ఇవ్వడం ఏంటి? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశంపై ప్రశ్నించినప్పుడు, ఆసుపత్రి యాజమాన్యం స్పందించకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

**కాంట్రాక్టర్లతో ముడిపడి ఉన్న సంశయాలు..**

ఈ విధంగా ఒకే ఆసుపత్రిలో రెండు రకాల భోజనం – ఒకటి సిబ్బందికి, మరొకటి రోగులకు – అందించడాన్ని చూసి, “ఇది ఏదైనా లంచాల వ్యవహారమా?” అనే సందేహాన్ని కొందరు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. “అలానే యాజమాన్యం కంట్రాక్టర్ లకు మద్దతుగా ఉండటం చూస్తుంటే, కేవలం అప్రమత్తత లోపమేనా? లేక మరేదైనా ఉంది?” అనే చర్చా సాగుతోంది.



**ఉన్నతాధికారుల జోక్యం అవసరం**

ఈ సమస్యలపై ఆరోగ్యశ్రీ అధికారులు, జిల్లా వైద్య శాఖ, మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ వెంటనే స్పందించి, నిజాలపై విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోగ్యశ్రీ పథకం లాంటి గొప్ప కార్యక్రమం ఇటువంటి నిర్వాకాల వల్ల నష్టం చెందకూడదని వారు స్పష్టం చేస్తున్నారు.



# మీటింగును అడ్డుకోవడం, కర్రలతో దాడి చేయడం హేయమైన చర్య

**దాడి చేసిన మతోన్మాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి – దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్**

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం కొత్తపేట పంచాయతీ శ్రీరాముల పేట గ్రామంలో,13, తేదీ సోమవారం క్రైస్తవ కిరణ్ కుమారుని జన్మదిన సందర్భముగా, ప్రార్థన కూటమి పెట్టుకున్న సమయంలో కొంతమంది మతోన్మాదులు వచ్చి ఆ మీటింగ్ అడ్డుకోవడం అక్కడున్న వారి మీద కర్రలతో రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదులు పాస్టర్ దేవా భూషణం, కారును, పాస్టర్ చంద్రపాల్ కారును, ధ్వంసం చేయడం కట్టెలు రాడ్లు తీసుకొని భయభ్రాంతులను సృష్టించారు అన్నారు. ఏసుప్రభును,మరియమ్మను అసభ్యకరంగా మాట్లాడడం జరిగిందన్నారు.ఈ దాడి విషయము రాష్ట్ర క్రిస్టియన్ అసోసియేషన్ సంఘాలకు తెలియపరచడంతో స్పందించి శనివారం పులివెందల నుండి కడప జిల్లా నుండి అన్నమయ్య జిల్లా నుండి వందలాది క్రైస్తవులు భారీ ఎత్తున పాస్టర్స్ లతో,ర్యాలీగా వచ్చి రాజంపేట అడిషనల్ ఎస్పీని కలసి, దాడి చేసిన వారిపై వెంటనే కేసు పెట్టి అరెస్టు చేయాలని డిమాండ్



చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వారు యూ సి పి సి సి , యాక్షన్ కమిటీ సభ్యులు ప్రశాంత్ కృపా రాజు క్రాంతి ప్రకాష్ మనీ అజారుద్దీన్ యెహోషావ మరియు ఆల్ ఇండియా పాస్టర్స్ వెరైటేషన్ స్టేట్ సెక్రెటరీ విజయభాస్కర్, సి జె సి క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రెసిడెంట్ మోజస్ తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాలను రైతులకు వివరించి, మట్టి పరీక్ష పత్రాలను పంపిణీ

**జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి పద్మజ – మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి**

**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధి లోని కోగటం పందిళ్ళ పల్లె మరియు టీ చదివిరాళ్ల గ్రామాలలో రైతులకు భూసార పరీక్ష పత్రికలను పంపిణీ చేసి అవగాహన సదస్సును నిర్వహించారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడే విధానంలో మెలకువలు గురించి రైతులకు అవగాహన కల్పించుటకు జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయ అధికారి పద్మజ పాల్గొన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆవశ్యకత గురించి రైతులకు వివరించి, మట్టి పరీక్షలు ఏ విధంగా సేకరించాలో రైతులకి తెలియజేశారు. ఉద్యాన మరియు వ్యవసాయ పంటలు సాగు చేసే రైతులకు ఏ విధంగా మట్టి పరీక్షలు సేకరించాలో తెలియజేశారు. సిఫారసు చేసిన మేరకే ఎరువులను వాడాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని వీటి ద్వారా సూక్ష్మధాతు లోపాలను నివారించవచ్చని తెలిపారు. చౌడును నివారించుటకు జిప్సం ని భూమిలో వేయాలని జిప్సం వేయడానికి 10 రోజుల ముందు నేలను చదును చేసి చిన్న చిన్న మడులుగా చేసుకుని వర్షపు నీరు లేదా సాగునీటి సహాయంతో ఆ మడులలో అధిక లవణాలను తొలగించాలి భూసార పరీక్షల ఆధారంగా సిఫారసు చేసిన జిప్సం మోతాదుని వెదజల్లే పద్ధతి ద్వారా నేలకు వేసుకోవాలి. నల్ల చౌడు నేలలో వేసి జిప్సం తప్పనిసరిగా 10 సెంటీమీటర్ల లోతు వరకు మట్టితో కలిసే విధంగా చూసుకోవాలి. మళ్లీ అధిక నీటిని పైన చేసిన చిన్న మడులలో 15 రోజులు నిలువ చేసి తరువాత నీటిని బయటికి పంపాలి. నీటిని బయటికి పంపిన తర్వాత పచ్చి రొట్టె ఎరువు అయినటువంటి జీలుగ, జనము, పిల్లి పెసర పంటలను వేసుకుని 40 నుంచి 45 రోజుల తర్వాత నేలలో కలియదున్నాలి. ఈ విధంగా చేసి నేలలో చౌడును తగ్గించవచ్చని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాలలో పోషక లభ్యత మధ్యస్యంగా ఉంటే సిఫారసు



మేరకు ఎరువులను వాడాలని తెలిపారు పోషక లభ్యత తక్కువగా ఉంటే ఎరువుల వాడకాన్ని 30% పెంచుకోవాలని పోషక లభ్యత ఎక్కువగా ఉంటే 30% తగ్గించుకోవాలని తెలిపారు. రబీ సీజన్లో సాగు చేసే పంటలైన మినుము శనగ పంటలపై సాగు విధానాలను ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలను గూర్చి వివరించినారు. శనగ, మినుము వేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని విత్తన శుద్ధికి టేబుల్ కేనేజోల్ లేదా విటావాక్స్ పవర్ విత్తన శుద్ధి మందులను వాడాలని తెలిపారు. రైతు సేవ కేంద్రాలైన ఎల్లారెడ్డిపల్లి, ఎర్రగుడిపాడు, చిన్న చెప్పలి, కమలాపురం లో జిప్సం అందుబాటులో ఉందని కావలసిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు మట్టి పరీక్ష పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శిల్ప, నిహారిక, సునీల్ మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

### 114 మందికి ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించగా, 21 కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 525 మంది నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరినారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ కళాశాల వేదికగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఎక్కడెక్కడి నుంచో కంపెనీలను ఇక్కడికి పిలిపించి ప్రొద్దుటూరు చుట్టుపక్కల పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన చేసేలా చేస్తున్నామని వివరించారు. తర్వాత కళాశాల డైరెక్టర్ పృథ్వీనారాయణ మాట్లాడుతూ ఫ్రెషర్ గా ప్రారంభ దశలో జీతం తక్కువగానే ఉంటుందే కానీ నాలుగు సంవత్సరాల వరకు బాగా కష్టపడితే అత్యున్నత స్థానానికి వెళ్ళవచ్చు అని తెలిపారు. హెటిరోడ్రగ్స్, శ్రీరామ్ ఫైనాన్స్ ,ముత్తూట్ ఫైనాన్స్, అల్దిక్సన్, యంగ్ ఇండియా, అపోలో ఫార్మసీ, ఎస్ బి ఐ కార్డ్స్,టాటా ఎలక్ట్రానిక్స్, పేటీఎం ఇలా 21 కంపెనీలకు సంబంధించిన హెచ్ఆర్లు ఇంటర్వ్యూ నిర్వహించి ఈ జాబ్ మేళా నందు 114 మందిని సెలెక్ట్ చేసుకున్నట్లు కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్ వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ ఎస్ ఎస్ డి సి ద్వారా తమ కళాశాలలో ఏర్పాటు చేసినందుకు శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దినేష్ మరియు కంపెనీల హెచ్ఆర్‌లు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి ఆరోగ్య వంతమైన వాతావరణాన్ని రూపొదిద్దాం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి ఆరోగ్య వంతమైన వాతావరణాన్ని రూపొదిద్దామని వైద్యాధికారి డాక్టర్ హిమబిందు మరియు డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం ప్రొద్దుటూరు అర్బన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టి బి రోడ్ నందు స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర సందర్భంగా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యవంతమైన జీవనం విషయమై వారు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం జరుగుతుందని, మన నిత్య జీవిత ప్రయాణాన్ని పర్యావరణ హితంగా సాగించాలని, పర్యావరణం పెంచడం కోసం మొక్కలు నాటి ఆరోగ్య వంతమైన వాతావరణాన్ని రూపొదిద్దాం అని, వాహన కాలుష్యాన్ని తగ్గిద్దాం అని, కాలుష్య రహిత వాతావరణంను తీర్చిదిద్దాలని, మనమందరం ఒకే బాటలో నడిచి స్వచ్ఛమైన గాలికోసం కృషి చేద్దామని, మనం జరుపుకొనే ఈ దీపావళి హానికర టపాసులు కాల్చకుండా సహజ దీపాల కాంతులతో పర్యావరణ రహిత దీపావళి గా జరుపుకొని ఆరోగ్యంగా వుండాలని వివరించారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు మా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, సి ఓ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయని తహశీల్దార్



**కాశినాయన, మేజర్‌న్యూస్:** కాశీనాయన మండలంలో అక్రమంగాఆన్ లైన్ లోనమోదై ఆక్రమణదారుల పేర్లు తొలగించి అసలైన లబ్దిదారుల పేర్లు నమోదు చేసి ఇబ్బందులు లేకుండా హద్దులు కూడా చూపించమని కడపజిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ ఉత్తర్వులు జారీ చేసి 40 రోజులు దాటినా ఇంతవరకు కాశినాయన మండల తహశీల్దార్ అమలు చేయ కుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని లబ్ధిదారుడు రామ లక్ష్మిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. కాశినాయన మండలం లోని సావి శెట్టిపల్లి గ్రామ రెవెన్యూ పొలంలో సర్వే నెంబర్ 304లో 7.50 ఎకరాల భూమిని రామలక్ష్మిరెడ్డి,ఆయన భార్య రమాదేవి పేరుతో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన చింతకుంట నడిపి గురివిరెడ్డి ఆయన కుటుంబ సభ్యులచే అక్రమంగా 2010 ఫిబ్రవరిలో పట్టాదారు పాసుబుక్కులు తీసుకుంటే 2010 ఏప్రిల్ నెలలో "డి" పారాలు సృష్టించి ఆక్రమించే ప్రయత్నాలు చేశారు. సుదీర్ఘ కాలం కోర్టులు వ్యాజ్యం జరిగింది. ఆతర్వాత బద్వేలు ఆర్డీఓ 2023 డిసెంబర్ 4వతేదీన ఆకుల వెంకట రమణ వాటిని దొంగవిగా తేల్చి రద్దు చేస్తూ రామలక్ష్మిరెడ్డికి ఆన్‌లైన్ చేసి ఇవ్వమని ఆదేశాలు ఇచ్చినా వాటినిఇక్కడి తహశీల్దార్ అమలు చేయకుండా అన్యాయం జరిగిందని నడిపి గురివిరెడ్డి జాయిట్ కలెక్టర్‌కు అప్పీలుకు వెళ్లగా ఆమె వాటిని పరిశీలించి నడిపిగురివిరెడ్డి అప్పీలు కొట్టివేసి రామలక్ష్మిరెడ్డికి అనుకూలంగా సెప్టెంబర్8 వతేది ఉత్తర్వులు జారీచేశారు. వాటి కూడా ఇక్కడి తహశీల్దార్ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు అమలు చేయాలని కోరారు.

# అసంఘటిత కార్మికులకు సంఘీభావంగా నిలుద్దాం.. !

### ఏపీ 13 గంటల పని విధానానికి మేము వ్యతిరేకం – ఎల్ఐసి నూతన శ్రామిక మహిళా కన్వీనర్‌గా డి.శ్రీకృష్ణ

### ఎల్ఐసి యూనియన్ శ్రామిక మహిళ సదస్సులో జోనల్ ఉపాధ్యక్షులు గీత, రాష్ట్ర కన్వీనర్ సూర్యప్రభ




**కడప సిటీ, మేజర్‌న్యూస్:** ఆశ, ఐసిడిఎస్, మిడ్ డే మీల్, గార్మెంట్ రంగాల్లోని శ్రమదోపిడికి గురవుతున్న మహిళా కార్మికుల ఆందోళనలకు బీమా, బ్యాంకింగ్, తదితర రంగాల్లోని మహిళా ఉద్యోగులు సంఘీభావంగా నిలవాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జోనల్ మాజీ ఉపాధ్యక్షులు ఎస్.కె గీత పిలుపునిచ్చారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎల్ఐసి యూనియన్ 14వ శ్రామిక మహిళా సదస్సు వై శ్రీవాణి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సును ప్రారంభించిన ముఖ్యఅతిథి ఎస్.కె గీత మాట్లాడుతూ దేశంలో పెరిగిపోతున్న ఉపాధి కాంట్రాక్టీకరణ వల్ల ఆదాయాలు తగ్గి, పొదుపు మదుపు తగ్గి, బీమా రంగ సంస్థలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అందువల్ల ఈ శ్రమదోపిడికి గురవుతున్న రంగాల కార్మిక వర్గ పోరాటాలకు మనం సంఘీభావంగా నిలవాలని అన్నారు. గౌరవ అతిధి, ఏపీ రాష్ట్ర ఎల్ఐసి శ్రామిక మహిళా కన్వీనర్ జి.సూర్యప్రభ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత ఇచ్చిన 13 గంటల పని విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. సదస్సులో యూనియన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్ మాట్లాడారు. మహిళలకు రక్షణ కవచమైన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రభుత్వ విమారంగాన్ని బలహీనత పరిచే ప్రయత్నాలను వ్యతిరేకించాలని సదస్సు తీర్మానించింది. కన్వీనర్ పి.వసుప్రద ప్రవేశపెట్టిన కార్యవర్గ నివేదికను సదస్సు ఆమోదించింది. సదస్సులో యూనియన్ ముఖ్యులు అక్బర్ బాషా, సూరిబాబు, వారిజాతమ్మ, పర్వీన్, లీలా లక్ష్మి, రాజు, అయ్యవారు రెడ్డి, కుమార్, రత్న కిషోర్ చిన్నయ్య సాదక్ పాల్గొన్నారు. ఎల్ఐసి శ్రామిక మహిళల విభాగం నిర్వహించిన వక్తృత్వ పోటీలో విజేతలు అయిన ఆర్ట్స్ కాలేజీ, కోటిరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులకు, వ్యాసరచన పోటీలో విజేతలైన మహిళా ఉద్యోగులకు సదస్సులో బహుమతులు అందజేశారు. వచ్చే ఏడాదికి శ్రామిక మహిళా సదస్సు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది : కన్వీనర్ : డి శ్రీకృష్ణ (కడప), కో కన్వీనర్లు : పి వసుప్రద (కడప), వై శ్రీవాణి (కడప), జి పద్మజాలత (కడప), ఆర్కే లత (ఆదోని), కె.సుచిత్ర (ఆత్మకూరు), పి లక్ష్మీదేవి (అనంతపురం 1), బి ఎస్ వెంకట పృథ్వి (తాడిపత్రి), నూతన శ్రామిక మహిళా కన్వీనర్ డి శ్రీకృష్ణ వందన సమర్పణతో సదస్సు జయప్రదంగా ముగిసింది.

# రానున్న స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని బలోపేతం చేయండి

### ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ,ఎమ్మెల్యే డాక్టర్ సుధ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్య నాయకులు, మండల నాయకులతో కార్యకర్తలతో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.జరగబోవు రాష్ట్ర రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న దృష్ట్యా, ప్రజా సమస్యలను పార్టీ ముందుకు సాగడమే కాకుండా, రాబోవు ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించేందుకు అన్ని స్థాయిల్లో శక్తివంతమైన సంస్థాగత వ్యవస్థ అవసరమని పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ ఆదేశాల మేరకు ప్రతి మండల, గ్రామ, బూత్ స్థాయిలో పార్టీ కమిటీలను సక్రమంగా పునర్నిర్మాణం చేసి, ప్రజలకు చేరువగా పనిచేసేలా బలోపేతం చేయాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని శాఖలలో పార్టీకి చురుకైన నాయకత్వాన్ని ఏర్పరచి, స్థానిక సమస్యలను సకాలంలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిలలో కమిటీల జాబితాలను సమగ్రంగా సిద్ధం చేసి, జిల్లా పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి అనుబంధం భాగాలకు కార్యాలయానికి అలాగే పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ లు మాట్లాడుతూ పార్టీకి బలమైన సంస్థాగత నిర్మాణం అత్యంత అవసరం. పార్టీని పటిష్టంగా నిర్మించడానికి నిరంతర సంస్థాగత సంఘటనలు, ప్రజలతో అనుబంధ కార్యక్రమాలు సాగాలి. ఈ రెండు అంశాలు బలంగా ఉన్నప్పుడే పార్టీ సమర్థవంతంగా రాజకీయ కార్యకలాపాలు నిర్వహించి ఎన్నికల్లో ఘనవిజయం సాధించగలదు. మనం ప్రజల నమ్మకం నిలబెట్టుకోవడం కోసం క్రమశిక్షణ, కట్టుదిట్టమైన వ్యవస్థ, నిరంతర మద్దతు అత్యవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, సీఎం భాష, రామకృష్ణారెడ్డి, రవిచంద్ర రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ 1 కాంట్రాక్టర్ పంగా గురివిరెడ్డి,జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రామసుబ్బారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి,పార్టీ నాయకులు ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డీ, వెంకటేశ్వర రెడ్డి, చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, సునీల్, పొదిలి మస్తాన్ మనీ, ఇషాక్, శివ, నారాయణరెడ్డి, హుస్సేన్ పీరా, హుస్సేన్, చాపాటి సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల డిమాండ్లు నెరవేరకుండానే సమ్మె విరమించుకోవడం దురదృష్టకరం..!

### కార్మికుల ప్రధాన డిమాండ్స్ నెరవేరేవరకు దశల వారి పోరాటాలు చేస్తాం

### స్టగిల్ కమిటీ జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాసులు కో కన్వీనర్ ప్రసాద్



**బద్వేల్, మేజర్‌న్యూస్:** విద్యుత్ కార్మికుల.ప్రధాన డిమాండ్స్ నెరవేరకుండానే సమ్మెవిరమించుకోవడందురదృష్టకరమని స్టగిల్ కమిటీ జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాసులు జిల్లా కన్వీనర్.కో కన్వీనర్ ప్రసాద్. సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ప్రధాన డిమాండ్లుగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్ల రెగ్యులర్, గ్రేడ్.2 సమస్యలు, పాత పెన్షన్ వర్తింపజేయాలని మేము లేనిపక్షంలో సమ్మె చేస్తామని సోదర జేఏసీ సమ్మెకు పిలిపిచ్చింది. ఇదే అంశాల మీద అప్పటికే జిల్లాలలో డిస్కముల వద్ద, గత నెలలో విద్యుత్ సౌదా వద్ద ధర్నా కూడా నిర్వహించడం జరిగింది . జేఏసీ కూడా ఇదే ప్రధాన డిమాండ్స్ గా సమ్మెకు పిలిపివ్వడంతో స్ట్రగుల్ కమిటీగా మేము సిద్ధమయ్యాము, అవి నెరవేరకుండా మధ్యలో జేఏసీ విరమించుకోవడం శోచనీయం, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల 200 కోట్ల రూపాయలు సంస్థకు మిగులుతుంది , పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించవచ్చు, పక్కనున్న రాష్ట్రం తెలంగాణలో చెల్లిస్తున్నారు వారికి అడ్డురాని చట్టాలు ఇబ్బందులు ఆంధ్ర రాష్ట్రానికి ఎందుకు అడ్డొస్తాయా, గ్రేడ్ .2 సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేంత వరకు,1.2.99 తర్వాత ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఎంపీలకు కూడా రెండు మూడు పెన్షన్లు ఇస్తున్నారు వారికి అడ్డురాని చట్టాలు మరి ప్రాణాలకు తెగించి పని చేస్తున్న మా విద్యుత్ కార్మిక ఉద్యోగులకు అడ్డు వస్తాయా కావున యాజమాన్యం, ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగులందరికీ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి. అలాగే విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకువెళ్లే విధానాలకు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహించుకుని ప్రధాన డిమాండ్స్ నెరవేరేవరకు దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతాం. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, గోపాల్, కార్మికులు తిరుపాల్, పోలిరెడ్డి, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో స్వచ్ఛఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం

### వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం శనివారం పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కో ఆర్డినేటర్ బోవిల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించి అనంతరం బొటానికల్ గార్డెన్ లో మొక్కలు నాటి తర్వాత కళాశాల ఆవరణాన్ని శుభ్రం చేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలుష్య రహిత గాలి వలన ఆరోగ్యానికి ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సులోచన, డాక్టర్ వెంకట రావు, హరిబాబు, యంబడి ఈశ్వరయ్య, శ్రీనివాసులు, పర్వీన్, గురమ్మ, మల్లిఖార్జున, రవిచంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడవరోజు హెల్త్ అవేర్నెస్ క్యాంప్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా మూడవరోజు మండలంలోని తాళ్లమాపురం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో కళాశాల బయోటెక్నాలజీ విద్యార్థినులచే బ్లడ్ గ్రూపింగ్ నిర్వహించి బ్లడ్ గ్రూప్ వివరాలను ప్రజలకు విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అలాగే మధ్యాహ్నం సి.పి.ఆర్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక ఆరోగ్య విభాగం కన్వీనర్ డాక్టర్ కాల్వ విజయ నాగేంద్రచే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని హెచ్ ఎం.విజయ్ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ నాగేంద్ర మాట్లాడుతూ ప్రమాదవశాత్తు గానీ, అకస్మాత్తుగా గానీ మనిషి ఉన్నట్లుండి సృహ కోల్పోయినప్పుడు మనం ఆ మనిషికి సి.పి.ఆర్ ను ప్రథమ చికిత్స గా చేయడం ద్వారా ఆ వ్యక్తిని కాపాడొచ్చని అన్నారు. శ్వాస ఆడకపోతే కృత్రిమంగా శ్వాసను నోటిద్వారా అందించాలని అన్నారు. ఈ ప్రక్రియను అంబులెన్స్ వచ్చేలోపు చేస్తే ప్రాణాపాయం తప్పుతుందని అన్నారు. ఇతర దేశాల్లో ఈ సి.పి.ఆర్ పైన అవగాహన ఉన్న విద్యార్థులకు మాత్రమే పై చదువులకు అవకాశం కల్పిస్తారు అన్నారు అలాగే మన దేశంలో కూడా ఇలాంటి అర్హతలు కల్పిస్తూ పైతరగతులకు అడ్మిషన్లు ఇవ్వాలని అభిప్రాయం వ్యక్తపరిచారు. సదస్సు అనంతరం విద్యార్థులకు సి.పి.ఆర్ పైన డెమో మరియు ప్రాక్టికల్ నాలెడ్జ్ ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధ్యాపకులు అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## లేపాక్షి కళాశాలలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సదస్సు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎంఆర్ కాలనీలోని లేపాక్షి డిగ్రీ కళాశాలలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టౌన్ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్, జీఎస్టీ ఆఫీసర్ వడ్డె హనుమంతరావు ప్రసంగిస్తూ జీఎస్టీ వలన విద్య, ఆరోగ్యం, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ వస్తువుల - సేవల విషయంగ కలిగే లాభాలను వివరించారు. జీఎస్టీ చారిత్రక నేపథ్యాన్ని కూడా ఆయన విద్యార్థులకు సవిరంగా తెలిపారు. ప్రిన్సిపాల్ ఆర్. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ ఫలితాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ పిఓఐ ఆర్. నాగభూషణ శర్మ ఆర్థికసంస్కరణలు, జీఎస్టీ ఆవిర్భావం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు సుధారాణి, అధ్యాపకురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన అశ్వయుజమాసం నరసింహుని పూజా కార్యక్రమం..!





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు అశ్వయుజమాసం ప్రారంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణ స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 22/ 10/2025 వ తేది నుంచి కార్తీకమాసం ప్రారంభం అవుతుంది,కార్తీక మాసంలో స్వామివారికి విశేష అభిషేకాలు పూజా కార్యక్రమం లు అలాగే కోటీ దీపోత్సవ కార్యక్రమం లు ఉంటాయి అని కార్తీక మాసంలో స్వామివారి అభిషేకం,పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి యమగండము,వాహన గండ, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు,సర్ప దోషాల,రాహు కేతు దొషాలు తొలగి పోతాయి అని అలాగే దాంపత్య సమస్యలు,సంతాన సమస్యలు తొలగిపోయి అనుకున్న పనులు సకాలం లో నెరవేరుతాయి కావున భక్తులందరూ కార్తీక మాసంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభిషేకం,పూజ కార్యక్రమం కోటి దీపోత్సవం లో పాల్గొని స్వామి వారి సంపూర్ణ ఆశీర్వచనం స్వామి వారి వస్త్రం స్వీకరించవలసినదిగా స్వామివారు తెలియజేశారు,తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు..

## మున్సిపల్ ఎన్నికల్లో మా ప్రధాన బలం బలగం ప్రజాభిమానం

### వాపును చూసి బలుపు అనుకొని సంబరపడిపోకు

### నువ్వు ఏ స్ట్రాటజీ తో వచ్చినా పులివెందుల ప్రాంత ప్రజల అభిమానము ఆశీస్సులు వైసీపీకే

### సతీష్ రెడ్డిని విమర్శించే స్థాయి బిటెక్ రవికి లేదు

### బీటెక్ రవి అబద్ధాలు ప్రగల్భాలు మానుకొని అభివృద్ధి పై దృష్టి పెట్టు

### పులివెందుల వైకాపా నాయకులు మండిపాటు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** నువ్వు ఏ స్ట్రాటజీ తో వచ్చినా పులివెందుల ప్రాంత అభివృద్ధి, పులివెందుల ప్రజల అభిమానము, ఆశీస్సులే మున్సిపల్ ఎన్నికల్లో మా ప్రధాన బలం, బలగం అని, బీటెక్ రవి అబద్ధాలు ప్రగల్భాలు మానుకొని పులివెందుల అభివృద్ధి పై దృష్టి పెడితే బాగుంటుందని, నీకు ధైర్యం ఉంటే పులివెందుల జెడ్పీ ఉప ఎన్నికలో పులివెందుల మండల ప్రజా ఓట్ల తో మీరు గెలిచారని కాణిపాకం వినాయకుడి మీద ప్రమాణం చేసి చెప్పగలవా, వాపు ను చూసి బలుపు అనుకొని సంబరపడిపోకు అని పులివెందుల వైసిపి నాయకులు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పులివెందుల జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిజంగా నీకు ప్రజల్లో బలం ఉంటే ఎందుకు ఇతర నియోజకవర్గాల నుంచి టీడీపీ గూండాలను రౌడీలను తెచ్చుకొని అప్రజాస్వామికంగా ఎన్నికలు జరుపుకున్నారు, సామాన్య ప్రజలు సైతం నిన్ను చీదరించుకొనే స్థాయి కి నువ్వు నీ పార్టీ దిగజారిపోయారు.ఇద్దరు ముఖ్యమంత్రులను రాష్ట్రానికి ఇచ్చిన ఘనత పులివెందుల ప్రజలది, వైఎస్ కుటుంబము పై వారికున్న అభిమానానికి ఇది నిదర్శనం, నువ్వు ఎన్ని టక్కు టమారి వేషాలు వేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు, అధికారం లో ఉన్నా లేకున్న పులివెందుల పై ఉన్న మమకారంతోనే ఈ రోజుకి పులివెందుల అభివృద్ధి కోసం జగన్, అవినాష్ రెడ్డి తమ సొంత నిధుల తో, ఎంపీ నిధులతో ఆగిపోయిన అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని , మీరు అధికారం లోకి వచ్చిన తరువాత కనీసం చిల్లి గవ్వ కూడ ఈ ప్రాంతానికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో భాగంగా సతీష్ రెడ్డి మాట్లాడిన మాటల పై కూడా విమర్శలు చేయడం నీ దిగజారుడు తనానికి పరాకాష్ట.సతీష్‌రెడ్డి దగ్గర శిష్యరికం చేసి ఈ రోజు ఆయననే విమర్శించడం పిల్ల వచ్చి తల్లిని వెక్కిరించినట్లు నీ కుంచితపు బుద్ధికి నిదర్శనం. కూటమి ప్రభుత్వంలో రైతుల దగ్గర నుంచి విద్యార్థుల వరకు, కార్మికుల నుంచి ఉద్యోగుల వరకు ఏ ఒక్క వర్గమూ కూడా సంతోషంగా లేరు, ఇప్పుడు మీ ప్రభుత్వం పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత తో కనీసం ఒక్క వార్డు లో డిపాజిట్ కూడా వచ్చే పరిస్థితి లేదు,ఎక్కడైనా ఏ చెరువుకు అయినా ప్రభుత్వం నీరు విడుదల చేస్తే ఒక వారంలోనో పదిరోజుల్లో నిండే పరిస్థితి చూసాం కానీ ఎర్రబల్లి చెరువుకు 40 రోజులుగా నీరు ఇస్తున్నా నిండే పరిస్థితి లేదూ మరో 40 రోజులు కావాలి అని మీరు చెప్పే కల్లబొల్లి మాటలతో రైతులు బేజారెత్తిపోయారని, వర్షానికి కుంటలు నిండి క్రిందకు వస్తున్న నీటిని కూడా మీరే వదిలినట్లు మీరే కారణం అన్నట్లు జబ్బలు చరచుకోవడం హాస్యాస్పదం, కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 18 నెలలు పూర్తి కావస్తున్న మీ చేతకాని పాలన తో రియల్ ఎస్టేట్ ధరలు పెరిగే అవకాశం లేకుండా చేసి ఆత్మస్తుతి పర నింద లో కాలం గడుపుతున్నారని వైసీపీ నాయకులు పత్రికముఖంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ ఛైర్మెన్ రసూల్, సర్వోతమ రెడ్డి, హేమాద్రి రెడ్డి, బిసి సెల్ కన్వీనర్ కార్తీక్, కౌన్సిలర్‌లు ఖాదర్, రాజశేఖర రెడ్డి,కో ఆప్షన్ చంద్రమౌళి, విజయ్ తదితరుల పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం




**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఖాజీపేట గ్రామపంచాయతీ పరిధిలో శనివారం స్వచ్ఛతపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నుండి ప్రారంభమైన ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. పాల్గొన్న విద్యార్థులు "స్వచ్ఛమైన గ్రామమే స్వర్ణాంధ్రకు పునాది", "పరిశుభ్రతే ప్రగతి" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు.ర్యాలీ అనంతరం చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. పచ్చదనం పెంపుతో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివిజా సంపతి, ఎంఈఓ స్వర్ణలత, ఏపీఓ చంద్రశేఖర్, ఏపీఎం శైలజ, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి సచివాలయ సిబ్బంది, జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ బోధక సిబ్బంది, విద్యార్థులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కే.ఎల్.ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** దీపావళి దివ్వెల లాగా అందరి జీవితాలు వెలుగులతో నిండాలని కందుల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డా. కే.చంద్రఓబుల్ రెడ్డి ఆకాంక్షించారు. కే.ఎల్.ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు దీపావళి వేడుకల సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా డా. ఓబుల్ రెడ్డి నరకాసుర వధ చేసి చీకటిని పారదోలిన ఘటనకు ప్రాతినిధ్యంగా దీపావళి పండుగ యొక్క ప్రాధాన్యతను వివరించారు. "వెలుగులు నింపే ఈ పండుగ ప్రతి ఇంటికీ సంతోషం, ఆనందం తీసుకురావాలి" అని తెలిపారు. ప్రిన్సి పాల్ డా. ఏం.వి. రత్నమ్మ మాట్లా డుతూ, దీపావళి ప్రతి ఒక్కరికి ఎంతో ఇష్టమైన పండుగ అని, విద్యార్థినులకు ఇది సాంస్కృతిక విలువలను వివరించే అరుదైన అవకాశం అని పేర్కొన్నారు.ఈ వేడుకలో కళాశాల అన్ని శాఖల విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.